News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in


సంపుటి : 02 | సంచిక :304 | ఖమ్మం | బుధవారం, డిసెంబర్ 18, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad


# జేపీసీకి జమిలి

- ఓటింగ్ ద్వారా బిల్లును సభలో ప్రవేశపెట్టిన కేంద్రం
- తీవ్రంగా వ్యతిరేకించిన ప్రతిపక్షాలు
- బిల్లు తేవడం నియంతృత్వమని విమర్శ
- రాష్ట్రాల అధికారాలపై పెత్తనం కాదన్న ప్రభుత్వం
- ప్రధానే జేపీసీకి పంపమన్నారు: అమిత్ షా
- అనుకూల ఓట్లు 269
- వ్యతిరేకం 198

వివరాలు 2లో..



భారత ప్రజాస్వామ్య ఘట్టంలో మరో కొత్త అధ్యాయానికి తెరలేచింది. దేశవ్యాప్తంగా లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలను ఏకకాలంలో నిర్వహించేందుకు అనువుగా 129వ రాజ్యాంగ సవరణ బిల్లును కేంద్ర ప్రభుత్వం మంగళవారం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. ఓటింగ్ ప్రక్రియ ద్వారా కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్ ఈ బిల్లును సభ ముందుకు తీసుకొచ్చారు. 90 నిమిషాల చర్చ అనంతరం ఓటింగ్ జరగ్గా బిల్లు ప్రవేశపెట్టడానికి అనుకూలంగా 269 మంది, వ్యతిరేకంగా 198 మంది ఓటేశారు. దీంతో బిల్లును ప్రవేశపెట్టడానికి స్పీకర్ ఓం బిర్లా ఆమోద ముద్ర వేశారు. అయితే ఈ బిల్లును ప్రవేశపెట్టడం ద్వారా కేంద్రం నియంతృత్వంగా



# హరీశ్ Vs భట్టి

## ప్రివిలేజ్ మోషన్‌పై వాగ్వాదం

### హరీశ్ ఫైర్

- మేం చేసింది 7 లక్షల కోట్ల అప్పు అనేది తప్పు
- ఆరు గ్యారెంటీలు అమలు చేయాలని కోరుతున్నం
- సెషన్ ముగిసేలోగా అప్పులపై చర్చ పెట్టాలె
- అప్పులపై ప్రభుత్వ పెద్దలు
- నోటికొచ్చినట్టు మాట్లాడుతుండ్రు
- ఈ సర్కారు ఎస్ఆర్ఎంబీ కింద చేసిన అప్పు రూ.51 వేల 277 కోట్లే
- మొత్తంగా ఈ ఏడాది తీసుకున్నది 5.1,27,208 కోట్లు

అసెంబ్లీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మాజీ మంత్రి హరీశ్ రావు మధ్య వాగ్యుద్ధం జరిగింది. తనపై ప్రివిలేజ్ మోషన్ ఇవ్వడాన్ని భట్టి తప్పుపట్టారు. తాను అప్పుల లెక్కలన్నీ కరెక్టుగానే చెప్పానని అన్నారు. అధికారం పోయాక బీఆర్ఎస్ నేతలకు మతిపోయిందని విమర్శించారు. సభను హరీశ్ రావు తప్పుదోవ పట్టిస్తున్నారని ఫైర్ అయ్యారు. వాళ్లు చేసిన అప్పులకు మిత్తీల కిందే 66 వేల కోట్లను కట్టామని వివరించారు. వాళ్లు అన్ని బిల్లులు పెడింగ్‌లో పెట్టి వెళ్లారని మేమే కడుతున్నామని భట్టి చెప్పారు.

వివరాలు 2లో..

### భగ్గుమన్న భట్టి

- అధికారం పోయాక మతి పోయింది
- సభను హరీశ్ తప్పుదోవ పట్టిస్తుండు
- అప్పుల లెక్కను కరెక్టుగానే చెప్పాం
- వాళ్లు చేసిన అప్పులకు కిస్తీల కిందే 66 వేల కోట్లు కట్టాం
- వాళ్లు బిల్లులన్నీ పెండింగ్ పెట్టిండ్రు.. కడుతున్నం
- రైతు కూలీలకు 12 వేలిస్తామన్నం
- అది కూడా ప్రివిలేజ్ మోషనా..?
- మీరు ఎన్ని అబద్ధాలు చెప్పినా మేం తెచ్చింది 52 వేల కోట్లే

# విశాఖలో నేడు ఐఎన్ఎస్ నిర్దేశక్ నౌక జాతికి అంకితం




- హిందూ మహాసముద్రంలో చైనా నుంచి ఎదురవుతున్న సవాళ్లు
- వ్యూహాత్మకంగా వ్యవహరించేందుకు ఐఎన్ఎస్ నిర్దేశక్ నౌక తయారీ
- నేడు విశాఖ రానున్న కేంద్ర రక్షణ శాఖ సహాయమంత్రి సంజయ్ సేథ్
- ఐఎన్ఎస్ నిర్దేశక్ నౌక ప్రారంభోత్సవం

వివరాలు 2లో..

# మీ లైసెన్స్ ఎందుకు రద్దు చేయకూడదు?

## తొక్కిసలాట ఘటనపై సంధ్య థియేటర్‌కు నోటీసులు



- పది రోజుల్లోగా వివరణ ఇవ్వాలని పోలీసుల నోటీసులు
- పుష్ప-2 ప్రీమియర్ షో సందర్భంగా తొక్కిసలాట... మహిళ మృతి
- ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మృతురాలి తనయుడు

వివరాలు 2లో..

# సంధ్య థియేటర్ తొక్కిసలాటలో శ్రీతేజ్‌కు బ్రెయిన్ డ్యామేజ్ జరిగింది



- సంధ్య థియేటర్ ఘటన: బాలుడు శ్రీతేజ్ మెదడుకు డ్యామేజి జరిగిందన్న డాక్టర్లు
- డిసెంబరు 4న పుష్ప-2 ప్రీమియర్స్
- హైదరాబాద్ సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట
- రేవతి అనే మహిళ మృతి... ఆమె కుమారుడికి తీవ్ర గాయాలు
- రెండు వారాలుగా చికిత్స పొందుతున్న బాలుడు శ్రీతేజ్

వివరాలు 2లో..

సంధ్య థియేటర్ తొక్కిసలాటలో గాయపడిన శ్రీతేజ్ కు బ్రెయిన్ డ్యామేజ్ అయ్యిందని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. శ్రీతేజ్ కిమ్స్ ఆసుపత్రిలో గత 13 రోజులుగా చికిత్స పొందుతున్నాడని, రికవరీ కావడానికి చాలా సమయం పడుతుందని అన్నారు. అందువలన

# స్టెల్లా నౌకలో 1,320 టన్నుల పేదల బియ్యం

- బార్జిలోని 1,064 టన్నులూ పీడీఎస్ నిల్వలే
- అక్రమార్కులపై కఠిన చర్యలు తప్పవు
- కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్

కాకినాడ యాంకరేజి పోర్టులోని స్టెల్లా ఎల్ పనామా నౌకలో 1,320 టన్నుల పేదల బియ్యం గుర్తించామని కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ వెల్లడించారు. సత్యం బాలాజీ రైస్ ఇండస్ట్రీస్ ద్వారా పశ్చిమాఫ్రికాకు తరలించడానికి ఈ అక్రమ నిల్వలను సిద్ధం చేసినట్లు వెల్లడించారు. నౌకను తనిఖీ చేసినరోజు సాయంత్రం బార్జిలో గుర్తించిన 1,064 టన్నులూ పీడీఎస్ బియ్యమేనని తేలిందన్నారు. ఇందులో వెయ్యిటన్నులు లవణ్ ఇంటర్నేషనల్‌వి, 64 టన్నులు సాయితేజ ఆగ్రోస్ సంస్థ బుక్ చేసినట్లు గుర్తించామని తెలిపారు. కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో

వివరాలు 2లో..



పేర్ని జయసుధ గోడౌన్ లో 3 వేల బస్తాలు కాదు...

# 4,840 బస్తాలు మాయం

- తెనాలిలో నాదెండ్ల మనోహర్ ప్రెస్ మీట్
- జేఎస్ గోడౌన్ లో బియ్యం మాయంపై లోతుగా విచారణ చేస్తున్నట్టు వెల్లడి
- రేషన్ బియ్యం స్మగ్లింగ్ చేస్తే పి.డి.యాక్ట్ కింద కేసులు పెడతామని హెచ్చరిక


వివరాలు 2లో..



# రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్కపై కేసులు నమోదు చేయాలి

- ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పించలేదన్న మహేశ్వర్ రెడ్డి
- ప్రజలను మోసం చేస్తున్నారని మండిపాటు
- అసెంబ్లీలో తమ గొంతు నొక్కేస్తున్నారని విమర్శ

వివరాలు 2లో..



# కుప్పంలో నారా భువనేశ్వరి పర్యటన



- 4 రోజుల పాటు కొనసాగనున్న భువనేశ్వరి పర్యటన
- 4 మండలాల్లో వివిధ వర్గాలను కలవనున్న సీఎం చంద్రబాబు అర్ధాంగి
- డీఎస్సీ అభ్యర్థులతో ప్రత్యేక సమావేశం

వివరాలు 2లో..

# ఆ నిర్మాణాలను కూల్చబోం: హైడ్రా కమిషనర్ రంగనాథ్

- హైడ్రా ఏర్పడకముందు ఉన్న నిర్మాణాల జోలికి వెళ్లబోమన్న రంగనాథ్
- హైడ్రా ఏర్పడిన తర్వాత కట్టిన అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తామని వెల్లడి
- హైడ్రా పేదల జోలికి వెళ్లదన్న రంగనాథ్

వివరాలు 2లో..



# టీడీపీలో చేరనున్న మాజీ డిప్యూటీ సీఎం ఆళ్ల నాని



- ఉదయం 11 గంటలకు టీడీపీలో చేరుతున్న ఆళ్ల నాని
- ఈ విషయాన్ని అధికారికంగా వెల్లడించిన ఎమ్మెల్యే బడేటి చంటి
- వైసీపీ నేతలు టీడీపీ వైపు చూస్తున్నారని వ్యాఖ్య

వివరాలు 2లో..

# హరీశ్ VS భట్టి.. ప్రివిలేజ్ మోషన్‌పై వాగ్వాదం

- మొదటి పేజి తరువాయి

తాము ఎఫ్ఆర్ ఎంబీ పరిమితిని దాటి అప్పులు చేయలేదని భట్టి చెప్పారు. తాము అప్పులు చేసిన టీఆర్ఎస్ నేతలు చేసిన బకాయిలు తీర్చుతున్నామని క్లారిటీ ఇచ్చారు. రూ. 40 వేల కోట్ల బకాయిలు పెట్టి పోయారని, తాము ఇప్పటి వరకు 14 వేల కోట్లను చెల్లించామని చెప్పారు. బీఆర్ఎస్ నేతలు రూపొందించిన రూల్స్ బుక్ ను వారే పాటించడం లేదని భట్టి అన్నారు. బీఏసీ మీటింగ్ లో కాగితాలు పారేసి వెళ్లారని చెప్పారు. హరీశ్ రావుకు నిజం చెప్పే అలవాటు లేదని, ఆయన ప్రతిదీ రాజకీయం చేస్తారని ఆరోపించారు.

**ఇదేం ప్రవిలేజ్ మోషన్**

తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిరుపేద కూలీలకు ఏటా రూ. 12 వేలు ఇస్తామని హామీ ఇచ్చాం.. ఆఖరుకు దీనిని కూడా ప్రివిలేజ్ మోహన్ అంటున్నారని భట్టి మండిపడ్డారు. ప్రజల కోసం పనిచేస్తే ప్రివిలేజ్ మోహన్ ఇస్తారా..? అని ప్రశ్నించారు. తాము చెప్పిన అప్పులన్నీ కరెక్టేనని భట్టి అన్నారు.

**ఏడాదిలో రూ. 1,27,208 కోట్ల అప్పు: హరీశ్**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే రూ. 1,27,208 కోట్లు అప్పు తీసుకుందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు విమర్శించారు. ఈ సర్కారు ఎఫ్ఆర్ఎంబీ కింద చేసిన అప్పు రూ. 51 వేల 277 కోట్లేనని వివిధ కార్పొరేషన్ల కింద తీసుకున్న అప్పులన్నీ కలిపితే రూ. 1,27,208 కోట్లు అవుతుందని అన్నారు. అంటే ఐదేండ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసే అప్పుడు 6,36,400 కోట్లు ఉండబోతోందన్నారు. బీఆర్ఎస్ హయాంలో చేసిన మొత్తం అప్పు రూ. 4 ,17,496 కోట్లు మాత్రమేనని అన్నారు. దీనిపై హౌస్ లో స్పెషల్ డిబేట్ పెట్టాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ అప్పు శ్వేత పత్రంలో 6,71,757 కోట్లు అన్నారని, బహిరంగ సభల్లో సీఎం ఏడు లక్షల కోట్లు అంటున్నారని అన్నారు. నోటికొచ్చినట్టు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. బీఏసీలో పెట్టకుండా రెండు బిల్లులను సభలో పెట్టారు అని మాత్రమే తాము అన్నామని చెప్పారు. భట్టి విక్రమార్క గారిపై ప్రివిలేజ్ మోషన్ దేని మీద ఇచ్చామో స్పీకర్ గారు క్లారిఫై చేయాలని కోరారు.

# జేపీసీకి జమిలి

- మొదటి పేజి తరువాయి

వ్యవహరించిందని ప్రతిపక్షాలు ధ్వజమెత్తగా.. కేంద్ర ప్రభుత్వం తోసిపుచ్చింది. ఈ బిల్లు భారత రాజ్యాంగ మూల స్వరూపానికి భంగం కలిగించేలా ఉన్నందున సంయుక్త పార్లమెంటరీ కమిటీకి (జేపీసీ) పంపాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. అధికార పక్షం మాత్రం ఈ బిల్లు రాజ్యాంగ మూల స్వరూపానికి ఏమాత్రం భిన్నంగా లేదని స్పష్టం చేస్తూనే.. అన్ని పక్షాలూ దీనిపై విస్తృత చర్చ కోరుతున్నందున జేపీసీకి పంపడానికి తమకేమీ అభ్యంతరం లేదని పేర్కొంది. మంత్రి మేఘ్‌వాల్ మధ్యాహ్నం 12.09 గంటల సమయంలో 129వ రాజ్యాంగ సవరణ బిల్లుతోపాటు, కేంద్ర పాలిత ప్రాంతాల చట్ట సవరణ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెడుతున్నట్లు ప్రకటించారు. వాటిని కాంగ్రెస్ నేత మనీశ్ తివారీ, సమాజ్‌వాదీ పార్టీ సభ్యుడు ధర్మేంద్ర యాదవ్, తృణమూల్ కాంగ్రెస్ నాయకుడు కల్యాణ్ బెనర్జీ, డీఎంకే సభాపక్ష నేత టీఆర్ బాలు, ఐయూఎంఎల్ సభ్యుడు ఈటీ మహమ్మద్ బషీర్, శివసేన (యూబీటీ) సభ్యుడు అనిల్ యశ్వంత్ దేశాయ్, కాంగ్రెస్ సభాపక్ష ఉప నేత గౌరవ్ గొగొయ్, ఎంఐఎం నాయకుడు అసదుద్దీన్ ఒవైసీ, సీపీఎం సభ్యుడు అమరారాం, ఎన్‌సీపీ (శరద్ పవార్) నేత సుప్రియా సూలే, ఆర్ఎస్‌పీ సభ్యుడు ఎన్‌కే ప్రేమచంద్రన్ వ్యతిరేకించారు.

ఎన్డీయే కూటమి నుంచి తెదేపా మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, శివసేన సభ్యుడు శ్రీకాంత్ శిందే బిల్లులకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. అనంతరం మేఘ్‌వాల్ మాట్లాడుతూ.. బిల్లు పట్ల, దానిని ఆమోదించడంలో పార్లమెంటుకున్న అధికారాలపట్ల ప్రతిపక్షాలు వ్యక్తం చేసిన ఆరోపణలను తోసిపుచ్చారు. ఇది రాజ్యాంగ మూల స్వరూపానికిగానీ, సమాఖ్య వ్యవస్థకుగానీ ఎలాంటి భంగం కలిగించదని పేర్కొన్నారు. 'ఆర్టికల్ 83 కింద లోక్‌సభ కాల వ్యవధి, ఆర్టికల్ 172 కింద రాష్ట్ర అసెంబ్లీల కాలా వ్యవధులను సవరించి, ఎన్నికలను చట్టబద్ధంగా ఏకీకృతం చేసి పార్లమెంటు సార్వభౌమత్వాన్ని యథాతథంగా ఉంచుతున్నాం. ఈ సవరణ ద్వారా రాష్ట్రాల అధికారాలను తగ్గించడంగానీ, లాగేసుకోవడంగానీ జరగదు. 1983 నుంచి కేంద్ర ఎన్నికల సంఘం తమ వార్షిక నివేదికల్లో జమిలి ఎన్నికల కోసం సిఫార్సు చేస్తూ వచ్చింది. ఈ అంశం 41 ఏళ్ల నుంచి పెండింగ్‌లో ఉంటూ వస్తోంది. వివిధ కమిటీలు, స్థాయీ సంఘాలు పలు సందర్భాల్లో ఇదే చెప్పాయి. రాజకీయ పార్టీలతో చర్చించలేదని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. కానీ 2019 జూన్ 19న దీనిపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం జరిగింది. అందులో 19 రాజకీయ పార్టీలు పాల్గొన్నాయి. అందులో 16 పార్టీలు జమిలి ఎన్నికలను సమర్థించాయి. 1971 వరకూ ఏకకాలంలో జరుగుతూ వచ్చిన ఎన్నికల చక్రం ఆ తర్వాత విరిగిపోయింది. ఇప్పుడు దాన్ని సరిదిద్దే ప్రయత్నం చేస్తున్నాం. ఈ బిల్లులను జేపీసీకి పంపడానికి సిద్ధంగా ఉన్నాం' అని పేర్కొన్నారు.

జమిలి ఎన్నికలపై రాజ్యాంగ సవరణ బిల్లును జేపీసీకి పంపాలని మంత్రివర్గ సమావేశంలో చర్చ సందర్భంగా ప్రధాన మంత్రే అభిప్రాయం వ్యక్తం చేశారని కేంద్ర హోం మంత్రి అమిత్ షా చెప్పారు. బిల్లు ప్రవేశపెట్టే సందర్భంగా చర్చలో ఆయన మాట్లాడారు. 'జేపీసీలో అన్ని అంశాలపై చర్చ జరుగుతుంది. దాని నివేదిక ఆధారంగా క్యాబినెట్ ఆమోదిస్తుంది. ఆ తర్వాత చర్చిస్తే బాగుంటుంది' అని పేర్కొన్నారు. '129వ రాజ్యాంగ సవరణ బిల్లు రాజ్యాంగ వ్యతిరేకం. రాజ్యాంగ మౌలిక స్వరూపంపై దాడి చేస్తున్న ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నాం' అని కాంగ్రెస్ సభ్యుడు మనీశ్ తివారీ స్పష్టం చేశారు. రాజ్యాంగంలోని ఏడో షెడ్యూల్‌కు విరుద్ధంగా బిల్లును ప్రవేశపెట్టారని మండిపడ్డారు.

ఏకకాల ఎన్నికల బిల్లు ద్వారా రాజ్యాంగ విధ్వంసానికి పాల్పడుతున్నారని సమాజ్‌వాదీ నేత ధర్మేంద్ర యాదవ్ ఆరోపించారు.

జమిలి ఎన్నికలంటే రాష్ట్రాల హక్కులను దెబ్బతీయడమేనని తృణమూల్ కాంగ్రెస్ సభ్యుడు కల్యాణ్ బెనర్జీ ఆరోపించారు. జమిలి ఎన్నికలు ప్రజాస్వామ్యానికి వైరస్ లాంటివని విమర్శించారు.

జమిలి బిల్లును వ్యతిరేకిస్తున్నట్లు డీఎంకే సభ్యుడు టీఆర్ బాలు చెప్పారు.రాజ్యాంగ సవరణ బిల్లు దేశ ఎన్నికల ప్రక్రియనే సమూలంగా మార్చి వేస్తుందని, దీనిపై చర్చ జరగాలని ఆర్ఎస్‌పీ సభ్యుడు ప్రేమచంద్రన్ పట్టుబట్టారు. బిల్లును జేపీసీకి పంపాలని టీఆర్ బాలు, సుప్రియా సూలే డిమాండు చేశారు. అభ్యంతరం లేదని అమిత్ షా సమాధానమిచ్చారు.

చర్చ అనంతరం ఈ బిల్లు ప్రవేశపెట్టడంపై ప్రతిపక్ష సభ్యులు ఓటింగ్ కోరడంతో స్పీకర్ ఓం బిర్లా అనుమతిచ్చారు. ఓటింగ్‌లో బిల్లుకు అనుకూలంగా 269, వ్యతిరేకంగా 198 ఓట్లు వచ్చాయి. దాంతో బిల్లును మంత్రి ప్రవేశపెట్టారు. ఆ తర్వాత జేపీసీకి నివేదించారు.

**20 మంది ఎంపీల గైర్హాజరుపై భాజపా ఆరా**

కీలకమైన జమిలి బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టిన సమయంలో తమ ఎంపీలు దాదాపు 20 మంది గైర్హాజరు కావడాన్ని భాజపా తీవ్రంగా పరిగణించింది. ఇందుకు కారణాలపై ఆరా తీస్తోంది. ఎంపీలంతా తప్పనిసరిగా హాజరుకావాలని సోమవారమే పార్టీ విప్ జారీ చేసినా చాలా మంది హాజరుకాకపోవడం పార్టీని ఇబ్బందికి గురిచేసింది. వారిలో కొందరు ముందుగానే సమాచారమిచ్చినట్లు పార్టీవర్గాలు తెలిపాయి. కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ రాజస్థాన్‌లో ప్రధాని పర్యటన కారణంగా హాజరుకాలేదు. మరోవైపు ఎన్డీయే పార్టీలకు చెందిన నలుగురైదుగురు ఎంపీలూ గైర్హాజరయ్యారు.

**2034 నుంచి జరిగే అవకాశం**

**బిల్లు సారాంశం ఇదే..**

దేశంలో జమిలి ఎన్నికలు 2034 నుంచి జరిగే అవకాశముంది. 129వ రాజ్యాంగ సవరణ బిల్లు చట్టరూపం సంతరించుకున్నాక జరిగే సాధారణ ఎన్నికల అనంతరం ఏర్పడే లోక్‌సభ తొలి సిటింగ్ దేకు రాష్ట్రపతి నోటిఫికేషన్ జారీ చేస్తారు. అపాయింటెడ్ డేగా పిలిచే ఆ రోజు తర్వాత ఏర్పడిన అన్ని అసెంబ్లీలూ లోక్‌సభ కాలపరిమితితోపాటే ముగుస్తాయి. ఆ తర్వాత నుంచి లోక్‌సభ, అసెంబ్లీల ఎన్నికలన్నీ ఏకకాలంలో జరుగుతాయి. లోక్‌సభగానీ, అసెంబ్లీగానీ పూర్తికాలం ముగియక ముందే రద్దయితే వాటికి 5 ఏళ్ల కాలంలో మిగిలిన సమయానికే ఎన్నికలు జరుగుతాయని బిల్లు పేర్కొంది. అందువల్ల జమిలి విధానం 2029 సార్వత్రిక ఎన్నికల తర్వాతే ఆచరణలోకి వస్తుంది. ఉదాహరణకు 2029 మేలో సార్వత్రిక ఎన్నికలు జరిగిన అనంతరం ఏర్పడే 19వ లోక్‌సభ మొదటి సిటింగ్ తేదీని రాష్ట్రపతి జూన్ 1గా నిర్ధారిస్తే ఆ తర్వాత ఏర్పడే అసెంబ్లీలన్నీ ఆ లోక్‌సభతోపాటే ముగుస్తాయి. దీనివల్ల ఆంధ్రప్రదేశ్, ఒడిశా, అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం అసెంబ్లీ ఎన్నికలకు ఎలాంటి ఇబ్బంది ఉండదు. 2004 నుంచీ వాటి ఎన్నికలు లోక్‌సభ ఎన్నికలతోపాటే జరుగుతున్నందున 2029, 2034లోనూ అదే విధానం కొనసాగుతుంది. తెలంగాణ, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లకు తదుపరి అసెంబ్లీ ఎన్నిక 2028 నవంబరు- డిసెంబరులలో జరిగి 2033 నవంబరు వరకూ మనుగడలో ఉంటాయి. 2029లో ఏర్పడే 19వ లోక్‌సభ కాలపరిమితి 2034 మేలో ముగియనున్నందున 2033లో జరిగే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు, 2034 లోక్‌సభ ఎన్నికలకు మధ్య ఏర్పడే 6 నెలల వ్యవధికి రాష్ట్రపతి పాలన విధించే అవకాశం ఉంటుందని నిపుణులు పేర్కొంటున్నారు. 2028 మే, జూన్ నెలల్లో జరిగే కర్ణాటక, త్రిపుర, మేఘాలయ, నాగాలాండ్ లాంటి రాష్ట్రాల అసెంబ్లీలు 2033 మే, జూన్‌లలో ముగుస్తాయి. 2034తో జరిగే లోక్‌సభ ఎన్నికలతో వీటికి ఏడాది వ్యవధి ఉంటుంది కాబట్టి ఆ ఏడాదికే అసెంబ్లీ ఎన్నికలు నిర్వహిస్తారా.. లేదంటే వాటికీ రాష్ట్రపతి పాలన అమలు చేస్తారా.. అన్నది చూడాలి. మిగిలిన రాష్ట్రాల్లోనూ ముందూ వెనుకా ఎన్నికలు ఉండటంతో ఏం చేస్తారన్నది వేచి చూడాలి.

# స్టెల్లా నౌకలో 1,320 టన్నుల పేదల బియ్యం

- మొదటి పేజి తరువాయి

జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, జేసీ రాహుల్ మీనాతో కలిసి విలేకర్లతో కలెక్టర్ మంగళవారం మాట్లాడారు.

"పేదల బియ్యం ఎక్కడినుంచి సేకరించారు, వారికి నిల్వలు అందించిన మిల్లర్లు, వ్యాపారులు ఎవరనే కోణంలో దర్యాప్తు చేసి చర్యలు తీసుకుంటాం. కాకినాడ పోర్టు నుంచి పీడీఎస్ బియ్యం విదేశాలకు అక్రమంగా తరలిపోతోందనే సమాచారంతో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఆదేశాలతో రైస్‌మిల్లుల నుంచి గోదాముల వరకు నిఘా పెంచాం. నవంబరు 27న యాంకరేజి పోర్టులోని స్టెల్లా నౌకలో 4వేల టన్నుల బియ్యం తనిఖీ చేసినప్పుడు 640 టన్నుల పీడీఎస్ బియ్యాన్ని గుర్తించాం. 29న ఉపముఖ్యమంత్రి సందర్శించి ఆదేశించడంతో రెవెన్యూ, పౌరసరఫరాలు, పోలీసు, కస్టమ్స్, పోర్టు అధికారులతో కమిటీ ఏర్పాటుచేసి 12 నమూనాలు సేకరిస్తే.. అందులో మరో 680 టన్నులు పీడీఎస్ బియ్యంగా గుర్తించాం. నమూనాలను ఒకటికి రెండుసార్లు పరీక్షించి నిర్ధారణకు రావడంలో జాప్యం జరిగింది. నౌకలోని పీడీఎస్ బియ్యాన్ని సీజ్ చేస్తాం. దాన్ని నౌకలో నుంచి కింది దింపడానికి 24 నుంచి 48 గంటలు పడుతుంది. తర్వాత నౌకను ఎప్పుడు విడుదల చేయాలో ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది. బియ్యం రీసైక్లింగ్ చేస్తున్న ఆరు మిల్లులను సీజ్ చేశాం" అని తెలిపారు.

**పేదల బియ్యం నిల్వలు గుర్తించిన స్టెల్లా ఎల్ నౌక కట్టడికి ప్రత్యేక ప్రణాళిక**

సత్యం బాలాజీ యాజమాన్యం నౌకలోని బియ్యం దించకుండా కోర్టుకు వెళ్తున్న విషయమై ఓ విలేకరి ప్రశ్నించగా.. తన దృష్టికి రాలేదన్నారు. రేషన్ మాఫియా కట్టడిలో భాగంగా పోర్టులపై నిఘా ఉంచామని.. స్మగ్లింగ్ కట్టడికి ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తోందని కలెక్టర్ షాన్ మోహన్ చెప్పారు.

**13 కేసుల్లో 137 మిల్లుల పాత్ర**

కాకినాడ జిల్లాలో జూన్, జులై నెలల్లో నమోదైన 13 గోదాముల్లో పీడీఎస్ అక్రమ నిల్వల కేసుల్లో 137 మిల్లుల పాత్రను గుర్తించామని ఎస్పీ విక్రాంత్ పాటిల్ చెప్పారు. ఇందులో ఏపీవి 89 మిల్లులు ఉంటే.. మిగిలినవన్నీ తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, ఝార ఒడ్, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల్లోనివని పేర్కొన్నారు. మార్కాపురం, గుంటూరు, తెనాలిలో మంగళవారం మూడు బృందాలు సోదాలు చేశాయని, ఇతర రాష్ట్రాలకూ బృందాలను పంపుతున్నామని చెప్పారు. విచారణ పూర్తయ్యాక చర్యలు తీసుకుంటామన్నారు.

**అక్రమాలకు సహకరించిన ఉద్యోగులపైనా చర్యలు**

కాకినాడ పోర్టుల ద్వారా పేదల బియ్యం ఒక్క గ్రాము కూడా దేశం దాటి వెళ్లనీయబోమని కలెక్టర్ స్పష్టంచేశారు. అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పేదల బియ్యం స్వాధీనం చేసుకునే క్రమంలో నౌకకు, కొందరు ఎగుమతిదారులకు అసౌకర్యం కలిగిందని చెప్పారు. చెక్‌పోస్టు నిఘా దాటి నౌక, బార్జిల్లోకి పేదల బియ్యం వెళ్లడం వెనుక ఎవరి పాత్ర ఏంటో విచారణ చేసి, సహకరించిన ఉద్యోగులపైనా చర్యలు తీసుకుంటామన్నారు.

**అక్రమాల లోతెంతో..**

కాకినాడ పోర్టు అధికారుల ఆధీనంలోని 'స్టెల్లా ఎల్ పనామా' నౌకలో 1,320 టన్నుల పేదల బియ్యం ఉందని తేలడంతో దర్యాప్తు దిశగా యంత్రాంగం దృష్టిసారించింది.

స్టెల్లా నౌకలో 1,320 టన్నుల పేదల బియ్యం లోడ్ చేయించింది సత్యం బాలాజీ రైస్ ఇండస్ట్రీస్ అని అధికారుల తనిఖీల్లో తేటతెల్లమైంది. ఈ సంస్థ ఛత్తీస్‌గఢ్ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తోంది. కాకినాడలోని పోర్టు దగ్గర్లో సంస్థ గోదాములో పేదల బియ్యం ఉన్నట్లు జూన్‌లో మంత్రి నాదెండ్ల మనోహర్ తనిఖీల్లో తేలింది. అప్పట్లో 6ఏ కేసు నమోదుచేసిన అధికారులు ఈ సంస్థపై క్రిమినల్ చర్యలకు పోలీసులకు ఫిర్యాదుచేశారు.

ఈ గోదాములో 7,784.51 టన్నుల బియ్యం ఉంటే.. అందులో పేదల బియ్యం 6,332.38 టన్నులని అధికారులు అప్పట్లో తేల్చారు. ప్రస్తుతం దర్యాప్తు కొనసాగుతుండగానే.. నౌకలో ఉన్న అక్రమ నిల్వలూ ఇదే సంస్థవని తేలింది. సంస్థ యజమాని ప్రదీప్ అగర్వాల్, సూపర్‌వైజర్ కల్యాణపు అశోక్‌తో పాటు డైరెక్టర్లనూ పోలీసులు విచారించే అవకాశం కనిపిస్తోంది.

# పేర్ని జయసుధ గోడౌన్ లో 3 వేల బస్తాలు కాదు... 4,840 బస్తాలు మాయం

వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని భార్య పేర్ని జయసుధ యజమానిగా ఉన్న జేఎస్ గోడౌన్ లో రేషన్ బియ్యం మాయం ఘటనలో పోలీస్, రెవెన్యూ, పౌరసరఫరాల శాఖలు లోతుగా విచారణ జరుపుతున్నాయని రాష్ట్ర పౌరసరఫరాలు, ఆహారం శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. ప్రజలకు సంబంధించిన రేషన్ బియ్యాన్ని దారి మళ్లించి ఆధారాలను నాశనం చేయాలని చూస్తున్నారని తెలిపారు.

మాయమైన బియ్యానికి డబ్బు కడితే సరిపోతుందని అనుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేశామని, తప్పు చేసిన వారికి శిక్ష తప్పదని హెచ్చరించారు. పేర్ని జయసుధ పేరిట ఉన్న గోడౌన్ లో 3 వేల బస్తాలు కాదు... 4840 బస్తాలు మాయం అయ్యాయని తెలిపారు. గత ప్రభుత్వంలో బాధ్యత కలిగిన పదవిలో ఉండి... ప్రజలు అప్పగించిన బాధ్యత ఎంత దారుణంగా నిర్వర్తించారో సాక్ష్యాధారాలతో ప్రజల ముందుపెడతామని అన్నారు.

**ముగ్గురు సభ్యులతో కమిటీ వేశాం**

అసలు జేఎస్ గోడౌన్స్ లో స్టాక్ ఎంత ఉంది...? అనే సమాచారాన్ని స్టాక్ రిజిస్టర్ బట్టి ప్రాథమిక సమాచారాన్ని జాయింట్ కలెక్టర్ నుంచి డిసెంబర్ 4వ తేదీన తెప్పించుకున్నాం. డిసెంబర్ 10న సివిల్ సప్లైస్ ఎండీ చట్టప్రకారం డబుల్ పెనాల్టీ వేయాలని, జేఎస్ గోడౌన్ ను బ్లాక్ లిస్టులో ఉంచాలని నిర్ణయించి, క్రిమినల్ చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు.

**రిజిస్టర్ ట్యాంపర్ చేసే ప్రయత్నం**

వేబ్రిడ్జ్ లో టెక్నికల్ ప్రాబ్లమ్ వల్ల పొరపాటున స్టాక్ తగ్గింది అని జేఎస్ యాజమాన్యం చెబుతోంది. వీళ్లు మరిచిపోయారో... లేక విచారణలో బయటకు రాదని అనుకుంటున్నారో కానీ... విచారణలో అన్నీ బయటికి వస్తాయి. పక్కనే ఉన్న సత్య వేర్ హౌస్ టెక్నికల్ ప్రాబ్లమ్ ఉందనిగానీ, స్టాక్ తగ్గిందని చెప్పలేదు.

స్టాక్ రిజిస్టర్, లారీ వేబ్రిడ్జ్ ను ట్యాంపర్ చేసి ఆధారాలను ధ్వంసం చేయడానికి ప్రయత్నిస్తున్నారు. దీనిపై ఇప్పటికే ఎఫ్ఐఆర్ రిజిస్టర్ అయింది. అందిన రిపోర్టు ప్రకారం 243 మెట్రిక్ టన్నులు అంటే 4840 బస్తాలు తగ్గాయని నిర్ధారణ అయ్యింది. జేఎస్ గోడౌన్ 2021లో పౌర సరఫరాల శాఖకు అప్పగించారు. అటువంటి గోడౌన్ లో 243 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని దారి మళ్లించారు. లెక్కలతో సబంధం లేకుండా ప్రజల సొమ్ము స్వలాభం కోసం దారి మళ్లించారు... అని మంత్రి నాదెండ్ల మనోహర్ వివరించారు.

# ఆ నిర్మాణాలను కూల్చబోం: హైడ్రా కమిషనర్ రంగనాథ్

హైడ్రా ఏర్పడకముందు ఉన్న నిర్మాణాల జోలికి తాము వెళ్లబోమని, కానీ హైడ్రా ఏర్పడిన తర్వాత చేపట్టిన అక్రమ నిర్మాణాలను మాత్రం కూల్చివేస్తామని కమిషనర్ (హైడ్రా) రంగనాథ్ తెలిపారు. అంటే జులై తర్వాత చేపట్టిన అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తామన్నారు.మంగళవారం నాడు ఆయన మాట్లాడుతూ... గతంలో అనుమతి తీసుకొని ఇప్పుడు నిర్మిస్తున్న నిర్మాణాల వైపు తాము వెళ్లబోమన్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్న వాటి కూల్చివేతలు మాత్రం తప్పదన్నారు. కొత్తగా అనుమతులు తీసుకుంటే హైడ్రా పరిశీలిస్తుందని తెలిపారు.ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా చెరువుల పరిరక్షణకు హైడ్రా పని చేస్తోందన్నారు. హైడ్రా పేదల జోలికి వెళ్లదని స్పష్టం చేశారు. పేదల ఇళ్లను హైడ్రా కూల్చివేస్తోందనేది తప్పుడు ప్రచారమని, అలాంటి ప్రచారాన్ని నమ్మవద్దని కోరారు.

# మీ లైసెన్స్ ఎందుకు రద్దు చేయకూడదు?

తొక్కిసలాట ఘటనకు సంబంధించి హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని సంధ్య థియేటర్ యాజమాన్యానికి పోలీసులు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. థియేటర్ యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా ఓ ప్రాణం పోయిందని, లైసెన్స్ ఎందుకు రద్దు చేయకూడదో చెప్పాలని ఆ నోటీసుల్లో పేర్కొన్నారు. ఈ నోటీసులకు పది రోజుల్లోగా వివరణ ఇవ్వాలని హైదరాబాద్ నగర పోలీసులు ఆదేశించారు.

ఈ నెల 4వ తేదీన రాత్రి పుష్ప-2 ప్రీమియర్ షో సందర్భంగా సంధ్య థియేటర్‌లో తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో రేవతి అనే మహిళ మృతి చెందారు. ఆమె కొడుకు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. దీంతో చిక్కడపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. తాజాగా, సంధ్య థియేటర్ యాజమాన్యానికి నోటీసులు జారీ చేశారు.

# సంధ్య థియేటర్ తొక్కిసలాటలో శ్రీతేజ్‌కు బ్రెయిన్ డ్యామేజ్ జరిగింది

- మొదటి పేజి తరువాయి

ట్రీట్ మెంట్ సుదీర్ఘంగా సాగే అవకాశం ఉందని అన్నారు.

సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన జరిగి రెండు వారాలు అవుతుందని, ప్రభుత్వం తరపున హెల్త్ సెక్రెటరీ క్రిస్టినా తో కలిసి శ్రీతేజ్ ను పరామర్శించినట్లు ఆయన తెలిపారు. త్వరలో శ్రీ తేజ్ ఆరోగ్యం పై వైద్యులు బులెటిన్ విడుదల చేస్తారని సీపీ ఆనంద్ తెలిపారు. హెల్త్ సెక్రెటరీ క్రిస్టినా మాట్లాడుతూ.. శ్రీ తేజ్ ట్రీట్ మెంట్ గురించి మానిటర్ చేస్తున్నామని అన్నారు. వైద్యులను ఎప్పటికప్పుడు అడిగి పరిస్థితిని తెలుసుకుంటున్నామని, శ్రీ తేజ్ త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

# రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్కపై కేసులు నమోదు చేయాలి

ఎన్నికల సమయంలో ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చి నేటికి ఏడాది పూర్తయిందని... ఇప్పటికీ హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారని బీజేపీ శాసనసభాపక్ష నేత మహేశ్వర్ రెడ్డి అన్నారు. ఆరు గ్యారంటీలను అమలు చేసేందుకు తగినంత బడ్జెట్ లేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అంటున్నారని విమర్శించారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

వాస్తవాలు తెలిసినా అధికారం కోసం తప్పుడు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చారని మహేశ్వర్ రెడ్డి మండిపడ్డారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాదైనా ఆరు గ్యారెంటీలను అమలు చేయని ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రిపై చీటింగ్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులందరూ ప్రజలకు క్షమాపణ చెప్పాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ హామీలపై తాము తీర్మానం ఇస్తే అసెంబ్లీ స్పీకర్ తిరస్కరించారని వెల్లడించారు. అసెంబ్లీలో మాట్లాడనీయకుండా ప్రభుత్వం తమ గొంతు నొక్కేస్తోందని మండిపడ్డారు.

# టీడీపీలో చేరనున్న మాజీ డిప్యూటీ సీఎం ఆళ్ల నాని

వైసీపీకి రాజీనామా చేసిన మాజీ డిప్యూటీ సీఎం ఆళ్ల నాని రేపు టీడీపీలో చేరుతున్నారు. రేపు ఉదయం 11 గంటలకు టీడీపీలో చేరుతున్నట్టు ఎమ్మెల్యే బడేటి చంటి వెల్లడించారు. ఆళ్ల నాని టీడీపీలోకి రావడం పార్టీ శ్రేణులకు ఇష్టం లేదని... ఈ విషయాన్ని హైకమాండ్ దృష్టికి కూడా తీసుకెళ్లానని చెప్పారు. కానీ, హైకమాండ్ కీలక నిర్ణయం తీసుకుందని, అధిష్ఠానం నిర్ణయాన్ని గౌరవిస్తున్నామని తెలిపారు. వైసీపీ కుటుంబానికి సన్నిహితులు, జగన్ హయాంలో మంత్రులు, ఎమ్మెల్యేలుగా ఉన్న నేతలు ఇప్పుడు టీడీపీ వైపు చూస్తున్నారని బడేటి చంటి అన్నారు.

రెండు నెలల క్రితం వైసీపీకి, పార్టీ పదవులకు ఆళ్ల నాని రాజీనామా చేశారు. పార్టీ పరంగా టీడీపీ ఎలాంటి హామీ ఇవ్వలేదని... ఆళ్ల నాని స్వచ్ఛందంగానే టీడీపీలో చేరుతున్నారని సమాచారం.

## కుప్పంలో నారా భువనేశ్వరి పర్యటన

ఏపీ సీఎం చంద్రబాబునాయుడు అర్ధాంగి నారా భువనేశ్వరి ఎల్లుండి (డిసెంబరు 19) నుంచి కుప్పం నియోజకవర్గంలో పర్యటించనున్నారు. భువనేశ్వరి 4 రోజుల పాటు 4 మండలాల్లో పర్యటించనున్నారు. మహిళలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించనున్నారు. ముఖ్యంగా, డీఎస్సీ అభ్యర్థులతో ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. చిరు వ్యాపారులకు ఉపయోగపడే తోపుడు బళ్లు, దివ్యాంగులకు ట్రై సైకిల్స్ పంపిణీ చేయనున్నారు. భువనేశ్వరి పర్యటన నేపథ్యంలో టీడీపీ శ్రేణులు భారీగా ఏర్పాట్లు చేస్తున్నాయి.

# విశాఖలో నేడు ఐఎన్‌ఎస్ నిర్దేశక్ నౌక జాతికి అంకితం

కేంద్ర రక్షణ శాఖ సహాయమంత్రి సంజయ్ సేథ్ నేడు విశాఖలో పర్యటించనున్నారు. ఇక్కడి నేవీ తూర్పు కమాండ్ కేంద్రంలో జరిగే కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఐఎన్ఎస్ నిర్దేశక్ నౌకను జాతికి అంకితం చేయనున్నారు. ఐఎన్ఎస్ నిర్దేశక్ నౌక ను కోల్ కతాలోని గార్డెన్ రీచ్ షిప్ బిల్డర్స్ అండ్ ఇంజినీర్స్ (జీఆర్ఎస్ఈ) కంపెనీ నిర్మించింది. ఈ నౌక పొడవు 110 మీటర్లు... దీని బరువు 3,800 టన్నులు. దీంట్లో 2 ఇంజన్లు ఉంటాయి. అత్యాధునిక హైడ్రోగ్రాఫిక్, ఓషనోగ్రాఫిక్ సర్వే పరికరాలతో ఈ నౌకకు రూపకల్పన చేశారు. 2014లో వీడ్కోలు తీసుకున్న నిర్దేశక్ నౌక స్థానంలో ఈ కొత్త ఐఎన్ఎస్ నిర్దేశక్ నౌకను తయారు చేశారు. 18 నాటికల్ మైళ్ల వేగంతో ఏకబిగిన 25 రోజుల పాటు ప్రయాణించడం ఈ నౌక ప్రత్యేకత. హిందూ మహాసముద్రంలో చైనా నుంచి ఎదురవుతున్న వ్యూహాత్మక సవాళ్లను ఎదుర్కోవడంలో ఐఎన్ఎస్ నిర్దేశక్ కీలకపాత్ర పోషించనుందని రక్షణ రంగ వర్గాలు భావిస్తున్నాయి.

# పెనుయేల్ గాస్పల్ బాప్టిస్ట్ చర్చి క్రిస్మస్ వేడుకలు లో పాల్గొన్న విల్లూరి



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 17 :** పూర్ణ మార్కెట్ ప్రసాద్ గార్డెన్స్ నందుగల పెనుయేల్ గాస్పల్ బాప్టిస్ట్ చర్చ్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో అతిథిగా కార్పొరేటర్ విల్లూరి భాస్కర రావు హాజరై అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు అందజేశారు. ప్రేమ మరియు సన్మార్గంలో నడిపించడంలో యేసుక్రీస్తు బోధలు ఎంతో ఆదర్శప్రాయమని కొనియాడారు. ఈ కార్యక్రమాన్ని సంఘ పాస్టర్. రెవరెండ్ డాక్టర్ కిరణ్ కుమార్ సాక, ఆధ్వర్యంలో అధ్యక్షతన జరిగి ఉన్నాయి. రెవరెండ్ డాక్టర్ ఎన్. విజయ డానియల్ దేవుని వాక్యాన్ని అందించారు. ఈ సందర్భంగా పిల్లలు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆనందపరిచాయి. అంతేగాక పీజీబీసీ యూత్ వారు వేసిన నాటిక అందరిని అబ్బురపరిచాయి ఈ కార్యక్రమంలో అతిథిగా ఎ. ఎస్. ఆర్. గార్డెన్స్ అధినేత ఏ. డేవిడ్ జోసమ్మ పాల్గొని క్రిస్మస్ శుభాకాంక్షలు అందజేశారు. స్త్రీలు చక్కని కేరల్స్ పాటలు పాడారు. అనంతరము అందరికీ కేక్స్ పంచటం జరిగింది.

# విద్యావేత్త సత్య శ్రీ స్టడీ సర్కిల్ వాసు మాస్టర్ కి ఘన సన్మానం



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 17 :** ఎందరో విద్యార్థినీ విద్యార్థులకు, విద్యను అందించి, ఎందరో విద్యార్థులు ఉన్నత స్థానాలలో ఉద్యోగాలు చేస్తూ స్థిరపడ్డారు. అటువంటి గొప్ప విద్యావేత్త సత్య స్టడీ సర్కిల్ వాసు మాస్టర్ ని వివేకానంద సంస్థ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వాసు మాస్టర్ మాట్లాడుతూ, 2002 సంస్థ ఆరంభం నుంచి సంస్థ సీనియర్ సభ్యులుగా సంస్థ ముఖ్య సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం జరుగుతుందని సభ్యులందరూ కూడా బాధ్యతగా సేవలు అందించాలని ఆయన తెలియజేశారు. వివేకానంద సంస్థ ట్యూషన్ విద్యార్థులకు, ఎందరో పేద విద్యార్థులకు ఉచితంగా విద్యానందిస్తూ, ఫస్ట్ క్లాస్ లో పాస్ చేయిస్తున్న మాస్టర్ కి ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకులు సూరాడ. అప్పారావు , ట్యూషన్ విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు వి . తాతబ్బాయి, పైడ్రాజు, బానోజీ రావు,సి హెచ్ . మసేన్,జి . రాము,ఏ . సోంబాబు, గురుమూర్తి మరియు మహిళా సభ్యులు సుజాత, ఉమాదేవి, రాణి, కనకమహాలక్ష్మి, సావిత్రి పాల్గొన్నారు.

## వి ఎం ఆర్ డి ఏ ప్రజా దర్బార్ కి విశేష ఆదరణ

- భారీగా భాదితులు రావటంతో సెల్లార్ కి వచ్చి వినతులు స్వీకరించిన వి ఎం ఆర్ డి ఏ చైర్మన్, కమిషనర్
- ప్రజా దర్బార్ కి బారులు తీరిన భాదితులు
- చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్, కమిషనర్ విశ్వనాథన్ లు ధైర్యం చెప్పటంతో హర్షం వ్యక్తం చేసిన ఫిర్యాదు దారులు




**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 17 :** వి ఎం ఆర్ డి ఏ చైర్మన్ గా భాధ్యతలు చేపట్టిన ఎం వి ప్రణవ్ గోపాల్ నేతృత్వం లో ప్రారంభించిన ప్రజా దర్బార్ కి విశేష ఆదరణ లభించింది. గత వారంలో కంటే భారీగా భాదితుల సంఖ్య పెరిగింది. పెద్ద సంఖ్యలో భాదితులు వి ఎం ఆర్ డి ఏ కార్యాలయానికి తరలి వచ్చారు. సెల్లార్ లో రిజిస్ట్రేషన్ చేసుకున్న వారి ఎక్కువగా ఉండటం, బారులు తీరారు. ఈ సమాచారం అందుకున్న వి ఎం ఆర్ డి ఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ , కమిషనర్ విశ్వనాథన్ లు మూడో అంతస్తు నుంచి కిందకి వచ్చి స్వయంగా బాధితుల నుంచి అర్జీలు స్వీకరించారు. అర్జిదారుల తో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. అలానే రహదారి విస్తరణ కి సంబందించి బాధితులతో స్వయంగా మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. అనంతరం అధికారులతో వారి సమస్యలను చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్వయంగా పాల్గొని అర్జీలు స్వీకరించిన వి ఎం ఆర్ డి ఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ , కమిషనర్

విశ్వనాథన్ లు ధైర్యం చెప్పటంతో భాదితులు హర్షం వ్యక్తం చేసి సంతృప్తి చెందారు.భాదితులు ఇచ్చిన అర్జీలను పరిష్కరించేందుకు చొరవ తీసుకోవాలని ఆదేశించారు. ప్రజా దర్బార్ కి వచ్చిన అర్జీల పరిష్కరించటంలో అలసత్వం వహించవద్దని సూచించారు.సోమవారం (16-12-2024) నిర్వహించిన ప్రజా దర్బార్ కి మంది భాదితులు పాల్గొని అర్జీలు ఇచ్చారు. మొత్తం 15 అర్జీలు రాగా వాటిలో పరిపాలన -6, ప్లానింగ్ - 5, భూ సేకరణ-1,రెవెన్యూ -2 మిగిలినవి ఇతర విభాగాలకు చెందినవి ఉన్నాయి. అలానే రహదారుల విస్తరణ కి సంబందించిన అభ్యంతరాలు సుమారు 200 వరకూ వచ్చాయి.

ప్రజా దర్బార్ కి వి ఎం ఆర్ డి ఏ , విభాగ అధిపతులు శిల్ప, వేణుగోపాల్, పరిపాలన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. వి ఎం ఆర్ డి ఏ కి చెందిన సమస్యలు ఉంటే ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజా దర్బార్ కి వచ్చి వారి అర్జీలు సమర్పించాలి అని చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ కోరారు. తాను స్వయంగా పాల్గొని అర్జీలు స్వీకరిస్తామని చెప్పారు.

# విజయవంతంగా రెవెన్యూ సదస్సు

- పెద్ద ఎత్తున తరలివచ్చిన ప్రజలు
- ఎక్కువ సంఖ్యలో ఆర్జీల అందజేత
- ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి
- కందుల నాగరాజు



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 17 :** ప్రజా సమస్యల తక్షణ పరిష్కారం కోసం అల్లిపురం ఎం.జి.ఎం.స్కూల్ వద్ద సచివాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సు విజయవంతమైందని విశాఖ దక్షిణ నియోజకవర్గ జనసేన నాయకులు,
32వ వార్డు కార్పొరేటర్ కందుల నాగరాజు తెలిపారు.మంగళవారం ఆయన రెవెన్యూ సదస్సు ప్రాంగణం నుంచి మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించిందన్నారు.ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారని చెప్పారు. తమ సమస్యల కోసం అర్జీలను అందగజేశారని అన్నారు.
ఇందులో ఎక్కువగా క్యాస్ట్ సర్టిఫికెట్, ఇంకమ్ సర్టిఫికెట్ అలాగే 22- ఏ ఎండో మెంట్ భూములకు సంబంధించి ప్రజలు తమ విజ్ఞప్తులను ఇచ్చారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులతో పాటు అధికారులు కూడా పాల్గొన్నట్లు వెల్లడించారు.టిడిపి, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం కట్టుబడి ఉందని తెలియజేసారు.గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ప్రభుత్వం మరింత అభివృద్ధి చేస్తుందని అన్నారు. కూటమి ప్రభుత్వం తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో 33వ వార్డు కార్పొరేటర్ వసంత లక్ష్మి, తహశీల్దార్ ఎస్.ఎం.జిలాని, ఎండో మెంట్ సూపరింటెండెంట్ ప్రసన్న కుమారి,ఆర్.ఎస్.డిటి చైతన్య, ఆర్.ఐ. ఉమా మహేశ్వరి,వి.ఆర్.ఓ ఎస్.రాజేష్ ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## వివేకానంద సంస్థ మహిళలకు వంకాయల. తాతాజీ చీరలు పంపిణీ



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 17 :** ప్రముఖ సంఘ సేవకులు కనకమహాలక్ష్మి దేవస్థానం మాజీ చైర్మన్ వంకాయల తాతాజీ , సంస్థ సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ, నిత్యం సేవలందిస్తున్న శ్రీస్వామి వివేకానంద సంస్థ మహిళా సభ్యులకు ప్రతి సంవత్సరం వివేకానంద జయంతోత్సవాల సందర్భంగా తాతాజీ చీరలు అందిస్తున్నారు. ఈ సందర్భంగా తాతాజీ మాట్లాడుతూ, నిత్యం సేవలందిస్తున్న సేవా మూర్తులకు, తోబుట్టువులకు చీరలను అందించడం సంతోషంగా ఉందని తెలియజేశారు. ఈ సందర్భంగా వివేకానంద సంస్థ మహిళా సభ్యులు తాతాజీ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వంకాయల తాతాజీ కుమారులు వంకాయల. రవికుమార్ , సంస్థ మహిళా సభ్యులు ఉమాదేవి, రాణి, సావిత్రి, కనకమహాలక్ష్మి పాల్గొన్నారు.

## మూడు మిస్సింగ్ కేసులును ఛేదించిన విశాఖ నగర పోలీసులు

**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 17 :** విశాఖ నగరంలో ఎం.వీ.పీ పోలీస్ స్టేషన్, ద్వారకా పోలీస్ స్టేషన్, భీమిలి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అయిన మిస్సింగ్ కేసులలో వారి ఆచూకీ కనుగొని ఈ రోజు వారి కుటుంబ సభ్యులుకు క్షేమంగా అప్పగించడమైనది. డా.శంఖబ్రత బాగ్చి, ఐ.పీ.ఎస్, కమీషనర్ ఆఫ్ పోలీస్ మరియు అదనపు జిల్లా మేజిస్ట్రేట్ ఎం.వీ.పీ పోలీసులను,ద్వారకా పోలీసులను మరియు భీమిలి పోలీసులను అభినందించారు.




# 41వ వార్డు సమస్యలపై కమిషనర్ కు వినతి

**జీవీఎంసీ కమిషనర్ కు వినతిపత్రం అందిస్తున్న కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ**



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 17 :** జీవీఎంసీ 41వ వార్డు జ్ఞానాపురంలో పలు సమస్యలపై కమిషనర్ సంపత్ కుమార్ కు స్టా%శీ%డింగ్ కమిటీ మాజీ సభ్యురాలు, వార్డు కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ, వైఎస్సార్సీపీ క్లస్టర్ ఇన్చార్జి శ్రీధర్ వినతిపత్రం అందించారు. బీఆర్ టీఎస్ రహదారిలో ఫుట్పాత్లపై అనధికారికంగా బడ్డీలు ఏర్పాటుతో ఎదురవుతున్న ఇబ్బందులు, వార్డులో సక్రమ కట్టడాలను టౌన్ప్లానింగ్ సిబ్బంది అడ్డుకుని అక్రమంగా నిర్మిస్తున్న వాటిని వదిలేయ డంపై వినతిపత్రంలో పేర్కొన్నారు. వార్డులో అభి వృద్ధికి కూటమి ప్రభుత్వ నాయకులు ఆటంకం కలి గిస్తున్నారని వాపోయారు. వార్డులో దళారీ వ్యవస్థ నడుస్తోందని, కొంత మంది వ్యక్తులు అనధికారికం గా డబ్బులు వసూలు చేసి ఇటువంటి పనులు చేయి స్తున్నారనే ఆరోపణలు కార్పొరేటర్ పూర్ణిమ దృష్టికి రావడంతో ఆమె స్పందించి కమిషనర్ను కలిశారు.

# లగచర్ల గిరిజన రైతుల పై పెట్టిన కేసులు ఎత్తి వేయాలి...

**ఫార్మాసిటీ కోసం కేసీఆర్ 14000 వేల ఎకరాల సేకరించారు.**

**జైల్లో ఉన్న లగచర్ల బాధితులను తక్షణమే విడుదల చేయాలి...**

**భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ కు బిఆర్ఎస్ వినతి పత్రం..**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 17,** భారత రాష్ట్ర సమితి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా లగచర్ల భూసేకరణ బాధితులకు అండగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో లగచర్ల రైతాంగానికి న్యాయం చేయాలని రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి వినతిపత్రం సమర్పించారు..

ఈ సందర్భంగా బీఆర్ఎస్ భద్రాచలం మండల పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ మాట్లాడుతూ ఫార్మాసిటీ కోసం హైదరాబాద్ శివారు ప్రాంతంలో కేసీఆర్ ప్రభుత్వంలో 14000 ఎకరాలు సేకరించి పెడితే ఇప్పుడు అది కుదరదని గిరిజన రైతాంగం సాగు చేసుకుంటున్నా భూములపై కొడంగల్ నియోజకవర్గంలో ముఖ్య మంత్రి సొంత ఫార్మసిటీ కోసం రైతుల వద్ద బలవంతంగా భూములు లాక్కుని ప్రయత్నాన్ని వ్యతిరేకించి భూములు కాపాడుకున్న రైతాంగానికి బిఆర్ఎస్ అండగా ఉందని తెలియజేశారు. వారి పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని సంగారెడ్డి జిల్లా జైల్లో ఉన్న రైతులను తక్షణమే విడుదల చేయాలని గిరిజన పేద రైతాంగం పట్ల ప్రభుత్వం నిరంకుశ వైఖరి నశించాలని అన్నారు...
ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ కో కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు మండల పార్టీ నాయకులు కొల్లం జయ ప్రేమ్ కుమార్, కోలా మండల నాయకులు అయినాల రామకృష్ణ ,గుంజ ఏడుకొండలు, బత్తుల నరసింహులు, సోషల్ మీడియా అధ్యక్షులు ఇమంది నాగేశ్వరరావు, గుంజ బాబు ,రాఘవ ,సోము దాసు ,రాసాల శివ, డానియల్ ప్రదీప్, బద్ది బాబి ,సలోమి ,ప్రియాంక రాణి , తదితరులు ఉన్నారు




## జాతీయ కమిషన్ సఫారీ కర్మ చారి సభ్యులను కలిసిన బి.జె.పి నాయకులు



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 17 :** జాతీయ కమిషన్ సఫారీ కర్మ చారి సభ్యులు అయినటువంటి డాక్టర్ పి.పి. వావా న్యూఢిల్లీ వారిని మర్యాదపూర్వకంగా పలువురు భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు నోవోటల్ హెరీటల్ యందు కలవడం జరిగినది. నోవోటల్ హెరీటల్ యందు కలిసిన వారిలో నగర జిల్లా ఉపాధ్యక్షులు చొక్కాకుల రాంబాబు, రాష్ట్ర ఓబిసి ఉపాధ్యక్షులు పల్లి శ్రీనివాసులు నాయుడు. నగర బీజేపీ ఎస్సీ మొర్చా ఉపాధ్యక్షులు దశమంతుల సుశీల,37 వ మహిళా నాయకురాలు గరికిన రామ తల్లి.31 వ వార్డు బిజెపి కార్యకర్త జి.రాజు, బిజెపి దళిత మోర్చ కార్యకర్త దశమంతల శీను, మాజీ దళిత మోర్చా ఎగ్జిక్యూటివ్ నెంబర్ డి.ఎస్.జె కుమార్ తదితరులు వారికి మర్యాదపూర్వకంగా కలిసి పూల బొక్కే ఇచ్చి సాలువకప్పడం జరిగినది. కమీషన్ సభ్యుల వారు సానుకూలంగా స్పందించి సఫారీ కర్మ చారి బాధితులకు బ్యాంకుల ద్వారా రుణాలు మందులు చేసి ఆదుకొనులా కృషి చేస్తానని సానుకూలంగా చెప్పడం జరిగినది.

## నిత్య అన్నదానంకు రూ.లక్ష విరాళం



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 17 :** సింహాచలం శ్రీ వరాహాలక్ష్మీని నృసింహస్వామి నిత్య అన్నప్రసాదమునకు విశాఖపట్నం కు చెందిన శిరీష్ దంపతులు రూబీ1,00,000, కాళ్ళ పురుషోత్తం దంపతులు1,00,000 రూపాయలు నగదు పి.ఆర్.ఓ ఆఫీస్ నందుగల డొనేషన్ కౌంటర్ నందు నగదు చెల్లించి రశీదు పొందారు. వీరికి పర్యవేక్షణ అధికారి విక్రమ్ దాతలకు అన్న ప్రసాద బాండు ను అందజేశారు. తదుపరి దాతకు దర్శనము అనంతరము వేద పండితులచే వేద ఆశీర్వచనం ఇచ్చి శేష వస్త్రంతో సత్కరించి, ప్రసాదాలను అందజేశారు.

# పెండింగ్ బిల్లులను బకాయి పెటింది బి ఆర్ ఎస్ పార్టీ

- సర్పంచుల పెండింగ్ బిల్లులు 2019 నుండి బకాయి పెట్టింది బిఆర్ఎస్ ప్రభుత్వం కాదా.
- సర్పంచుల ఆత్మహత్యలకు, అప్పులకు మాజీ మంత్రి హరీష్ రావు, కొత్త ప్రభాకర్ రెడ్డి, బిఆర్ఎస్ ప్రభుత్వం కారణం.
- దొంగే దొంగ అన్నట్టు ఉన్నది హరీష్ రావు, కొత్త ప్రభాకర్ రెడ్డి వ్యవహారం.
- హరీష్ రావు, కొత్త ప్రభాకర్ రెడ్డి గురుకుల హాస్టల్ గురించి మాట్లాడటం సిగ్గుచేటు.
- ప్రజా యుద్ధనౌక గద్దర్ కి అపాయింట్మెంట్ ఇవ్వని బిఆర్ఎస్ ప్రభుత్వం వారి గురించి మాట్లాడే నైతిక హక్కు హరీష్ రావు కి లేదు.
- పది సంవత్సరాలు ఎంపీగా ఉండి దుబ్బాక అభివృద్ధి ఆలోచించని వ్యక్తి కొత్త ప్రభాకర్ రెడ్డి.
- దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్.



**డిసెంబర్ 17 (సీ కే న్యూస్ ) చెగుంట :**అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం 2019 సంవత్సరం నుండి సర్పంచులకు బిల్లులు ఇవ్వక సర్పంచులను అప్పుల పాలు చేసి ఆత్మహత్యలు చేసుకునేలా చేసింది హరీష్ రావు, కొత్త ప్రభాకర్ రెడ్డి మరియు బిఆర్ఎస్ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం బకాయి పెట్టిన సర్పంచుల పెండింగ్ బిల్లులను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కొన్నింటిని విడుదల చేసిందని, మరికొన్నింటినీ విడుదల చేయడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ రోజు గురుకుల హాస్టల్లో అనేక సమస్యలు ఉన్నాయని ఎమ్మెల్యేలు కొత్త ప్రభాకర్ రెడ్డి, హరీష్ రావు మాట్లాడడం సిగ్గుచేటని తెలిపారు. గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి అధికారం కోల్పోయి సంవత్సరం కాగానే వారికి గురుకులాలలో ఉన్న సమస్యలను కనబడుతున్నాయి అంటే పది సంవత్సరాలలో గురుకుల హాస్టల్ కు మరియు పాఠశాలలకు ఏమి చేసింది లేదని వారే ఒప్పుకున్నట్టు అయిందని తెలిపారు. ప్రజా యుద్ధనౌక గద్దర్ తెలంగాణ ఉద్యమం కోసం తన యొక్క పాట తోటి, ఆట తోటి తెలంగాణ ప్రజలను, యువకులను చైతన్య పరిచిన గద్దర్ కి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అపాయింట్మెంట్ కోసం అప్పుడున్న ప్రజాభవన్ దగ్గర గంటల తరబడి ఎండలు నిరీక్షణ చేసి వెనుతిరిగితే మీరు మంత్రిగా ఉండి గద్దర్ కి అపాయింట్మెంట్ ఇప్పించలేని హరీష్ రావు గారు తెలంగాణకు ప్రజలకు సమాధానం చెప్పాలి డిమాండ్ చేశారు. ఈ రోజు ప్రజా ప్రభుత్వం తెలంగాణ కోసం కష్టపడ్డ కవులును, కళాకారులను గుర్తిస్తుందని తెలిపారు. 10 సంవత్సరాలు మెదక్ ఎంపీగా ఉండి కొత్త ప్రభాకర్ రెడ్డి దుబ్బాక అభివృద్ధిని గాలికి వదిలేసి ఎంపీ నిధులన్నీ సిద్దిపేట, గజ్వేల్ కి తరలించి దుబ్బాకకు అన్యాయం చేసి ఈ రోజు దుబ్బాక రోడ్ల గురించి మాట్లాడడం సిగ్గుచేటని తెలిపారు. దుబ్బాక అభివృద్ధికి మీరు చేసింది ఏమీ లేదని తెలిపారు. మీరు అధికారంలో ఉండగా విద్య వ్యవస్థను గాని, సర్పంచ్ పెండింగ్ బిల్లుల విషయం గాని మరియు తెలంగాణ యుద్ధనౌక గద్దర్ గారిని గాని ఎందుకు పట్టించుకోలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. అధికారం పోగానే ప్రజలను రెచ్చగొట్టే విధంగా మాట్లాడడం హరీష్ రావుకు వెన్నతో పెట్టిన విద్య అని కానీ ప్రజలు ఎప్పుడూ అమాయకులు కారు అని హరీష్ రావు, ప్రభాకర్ రెడ్డి గమనించాలని తెలిపారు. దొంగే దొంగ అన్నట్లు ఉన్నది కొత్త ప్రభాకర్ రెడ్డి, హరీష్ రావు వ్యవహారం అని తెలిపిన దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు అబ్బుల లోకేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాల్తే వెంకటేశం, ఎల్లన్న సురేందర్ రెడ్డి, ఎల్లన్న మధుసూదన్ రెడ్డి, ఎమ్మా ఆంజనేయులు పాల్గొన్నారు.

# టిఫిన్ సెంటర్ ఇరువైపులా వాహనాలు నిలుపడంతో యాక్సిడెంట్



**డిసెంబర్ 17 (సి కె న్యూస్) చేగుంట:**మెదక్ జిల్లా మాసాయిపేట మండల పరిధిలోని స్టేషన్ మాసాయిపేట బొమ్మరం ఎక్స్ రోడ్డు చౌరస్తా వద్ద టిఫిన్ చేయడానికి అధిక సంఖ్యలో బైక్, లారీలు ఆగడం వల్ల ప్రజలు ఎన్నిసార్లు జిఎంఆర్ సమస్త కు విన్నవించిన టిఫిన్ సెంటర్ల యాజమాన్యం పై చర్యలు తీసుకోవడం లేదని అధికారులు వారి దగ్గర నెలసరి కమిషన్లు తీసుకొని మూడు పువ్వులు ఆరు కాయలు లాగా నడుస్తుంది అని అదేవిధంగా ఇక్కడ ఎందరో ప్రాణాలు పోయిన సంఘటనలు ఉన్నాయి అనంతరం గాయాలతో బ్రతికి బయట పడిన సందర్భాలు ఉన్నాయి ఈరోజు ఇరువైపులా వాహనాలు ఆపడంతో ద్విచక్ర వాహనదారులు యాక్సిడెంట్ కావడంతో గాయాలు తో రోడ్లపై చెల్లాచెదురుగా పడి ఉన్నారు. ఇప్పటికైనా జిఎంఆర్ అధికారులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు

# ఘనంగా పుట్ట రజనీకాంత్ జన్మదిన వేడుకలు



**సి కె న్యూస్ డిసెంబర్ 17 హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:**తెలుగుదేశం పార్టీ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇన్చార్జి పుట్ట రజనీకాంత్ తను స్వార్థం లేకుండా నిస్వార్థ సేవ చేయుటలో ముందు ఉండి బడుగు బలహీను వర్గాల ఆణిముత్యం, పాఠశాల దశలోనే గురువులు చెప్పిన మంచి సుభాషిత రత్నాలు అలవర్చుకొని తల్లిదండ్రి చెప్పిన మంచి సుగుణాలను ఆలోచించే మృదుస్వభావి పుట్టిన రోజు వేడుకలు ధర్మసాగర్ మండల్ కరుణాపురంలోని కరుణాలయం ఎయిడ్స్ హాస్పిటల్ నందు ఫాదర్ రెవరెండ్ అలెక్స్, సిస్టర్ పుష్ప ఆధ్వర్యంలో వేడుకలను జరుపుకున్నారు. తదానంతరం ఎయిడ్స్ పిల్లలకి కేక్, పండ్లు, బ్రెడ్, బిస్కెట్లు పంపిణీ చేయడం జరిగింది. జన్మదిన వేడుకల్లో రాష్ట్ర నాయకులు ముంజ వెంకట్రాజ్యం గౌడ్, ఆయా మండల పార్టీ అధ్యక్షులు మేకల రమేష్ మాదిరెడ్డి ధర్మారెడ్డి, బత్తిని ఎల్లే గౌడ్, కొట్టె దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

# దానధర్మ ట్రస్ట్ చైర్మన్ గంట రాధా ఆధ్వర్యంలో..



**1000 మంది ఆదివాసులకు దుప్పట్ల పంపిణీ ..**

**సి కె న్యూస్, పినపాక నియోజకవర్గం వర్గం డిసెంబర్ 17,**సేవలు మరింత విస్తరింప చేస్తాం..

మణుగూరు: ధానధర్మ ట్రస్ట్ చైర్మన్ గంటా రాధ ఆధ్వర్యంలో వెయ్యి మంది ఆదివాసులకు ఉచిత దుప్పట్లు పంపిణీ చేశారు. మంగళవారం మణుగూరు మండలం అన్నారం గ్రామంలో దుప్పట్ల కార్యక్రమం జరిగింది శ్రీ దత్త వ్యూ మెన్ సర్వీసెస్ సేవాదళ్, హైదరాబాద్ వారి సహకారంతో దుప్పట్ల పంపిణీ నిర్వహించామని చైర్మన్ తెలిపారు. ఈ సందర్భంగా గంట రాధా మాట్లాడుతూ.. మణుగూరు సబ్ డివిజన్ లోని అశ్వాపురం, మణుగూరు, పినపాక, కరకగూడెం తదితర మండలాల్లో ఆదివాసి గ్రామాలలో రోడ్డు కరెంటు విద్యా వైద్య సౌకర్యాలు లేవన్నారు.

పాఠశాల సౌకర్యాలు లేక చిన్న పిల్లలు తల్లిదండ్రుల తో వేటకు వెళుతున్నారని అన్నారు పాఠశాల సౌకర్యాలు ఏర్పాటు చేసి చదువు అందించాలని కోరారు పెద్దల సహకారంతో ఉచిత బట్టల పంపిణీ కంటి వైద్య పరీక్షలు నిర్వహించి ఆపరేషన్ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో వాలంటీర్లు సుమారు వెయ్యి మందికి పైగా ఆదివాసులు గ్రామస్తులు పాల్గొన్నారు పిహెచ్సి డాక్టర్ శివకుమార్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు సుమారు 80 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందించామని డాక్టర్ శివకుమార్ తెలిపారు. హైదరాబాద్ సేవాదళ్ బృందం తదితరులు పాల్గొన్నారు

# గిరిజన జాతి సంక్షేమమే సేవాలాల్ సేన లక్ష్యం

- గిరిజన చట్టాలను పకడ్బందీగా అమలు పరచాలి.
- సేవాలాల్ యువ సేన మండల అధ్యక్షులు గా అజ్మీరా గణేష్ నాయక్ నియామకం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 17,** కొత్తగూడెం నియోజకవర్గం పాల్వంచ పట్టణంలో గుగులోత్ భద్రు నాయక్ ఆధ్వర్యంలో సేవాలాల్ సేన ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యువ సేన అధ్యక్షులు బానోత్ ప్రతాప్ నాయక్ పాల్గొన్నారు సందర్భంగా వారు మాట్లాడుతూ సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు సభావట్ శ్రీనివాస్ నాయక్ మరియు తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ గోపి రాథోడ్ ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి యువసేన మండల అధ్యక్షులు గా అజ్మీరా గణేష్ నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు

గిరిజన జాతి సంక్షేమమే సేవాలాల్ సేన లక్ష్యమని అన్నారు ముఖ్యంగా గిరిజన రక్షణ చట్టాలైన 1/59,1/70, పీసా చట్టాలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని కోరారు. ఏజెన్సీ ప్రాంతాలలో పూర్తి హక్కుల గిరిజనులకు దక్కేలా ప్రభుత్వాలు చట్టాలను రూపొందించాలని అన్నారు ప్రతి గిరిజన బిడ్డ సేవాలాల్ మహారాజ్ ఆశయ సాధన కోసం కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల సేవాలాల్ సేన నిరంతరం పోరాటం చేస్తుందని

అన్నారు ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు ఆంగోత్ నగేష్ నాయక్ జిల్లా నాయకులు నునవత్ రాజానాయక్,కిషోర్ నాయక్,బానోత్ వీరేందర్ కుమార్, రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు

# కొత్తూరు లో ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ

**గిరీష్ నాయర్ గురుస్వామి సమక్షంలో**

**రిపోర్టర్ మధుసూదన్ గౌడ్ సోదరుడు వంశి గౌడ్ స్వామి ఆధ్వర్యంలో**

**అయ్యప్ప ఆశీస్సులతో.. అందరూ సుభిక్షంగా ఉండాలి**

**మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి**

**హాజరైన మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి మాజీ ఎంపీపీలు శివశంకర్ గౌడ్,పిన్నింటి మధుసూదన్ రెడ్డి**

**సి కే న్యూస్ షాద్ నగర్ :డిసెంబర్ 17:**

అయ్యప్పస్వామి ఆశీస్సులతో అందరూ సుభిక్షంగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి అన్నారు.

కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని రైల్వే స్టేషన్ రోడ్ లో రిపోర్టర్ మధుసూదన్ గౌడ్ సోదరుడు వంశి గౌడ్ స్వామి ఆధ్వర్యంలో గురుస్వామి గిరీష్ నాయర్ సమక్షంలో పడిపూజ అంగరంగ వైభవంగా నిర్వహించారు. హరిహర తనయుడు మణికంఠున్ని పంచామృతాలతో అభిషేకించారు. గణపతి, శివయ్య,అయ్యప్ప స్వామి చిత్రపటాలను తీరొక్కపూలతో అందంగా అలంకరించారు. పలువురు మాల దీక్ష స్వాములు అయ్యప్ప పాటలను ఆలపిస్తూ నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి,మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి,మాజీ ఎంపీపీలు శివశంకర్ గౌడ్,పిన్నింటి మధుసూదన్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎమ్మె సత్యనారాయణ హాజరై తీర్థ ప్రసారాలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రతిఒక్కరూ భక్తిభావం అలవర్చుకొని సన్మార్గంలో పయనించాలని సూచించారు. ఈ





కార్యక్రమంలో గురు స్వాములు హరి జీవన్ స్వామి,నవపేట్ శేఖర్ గౌడ్ స్వామి,మాదారం నరసింహ గౌడ్ స్వామి,దేపల్లి అశోక్ గౌడ్ స్వామి,కుమారస్వామి గౌడ్ స్వామి,ఎర్రవెల్లి నాగరాజు చారి స్వామి,సోమ్లా నాయక్,దాసరి నరసింహ స్వామి,అల్వాల సురేష్ గౌడ్ స్వామి,నరేష్ గౌడ్ స్వామి, యువ నాయకుడు నవీన్ చారి,తుప్పర రవి, అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు..

# సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి సంతకాల సేకరణ



**సి కె న్యూస్, పినపాక నియోజకవర్గం డిసెంబర్ 17,**ఐదు సంవత్సరాల తర్వాత జరిగిన స్ట్రక్చరల్ సమావేశంలో కార్మికులు ఎంతో ఆశగా ఎదురు చూస్తున్న సొంత ఇంటి పథకం అమలు, పెర్క్స్ మీద ఇన్కమ్ టాక్స్ సమస్య, పేర్ల మార్పిడి, హాస్పిటల్, విద్యా సమస్యలపై ఎజెండానే లేకుండా సింగరేణి యాజమాన్యంతో గుర్తింపు సంఘం చర్చలు ప్రారంభించి కార్మికులకు నిరాశ మిగిలించిందని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి వల్లూరు వెంకటరత్నం. ఎం లక్ష్మణరావు సంతకాల సేకరణ సందర్భంగా మాట్లాడుతూ...12 డిమాండ్లపై చర్చలు జరిపిందని కనీసం వాటిపై కూడా ఎలాంటి పురోగతి లేకుండా చర్చలు వాయిదా పడ్డాయని కార్మికుల ఆశలను అడియాశలు చేసిందని ఆయన పేర్కొన్నారు. వచ్చే నెలలో చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ దగ్గర జరిగే చర్చలలో ప్రధానమైన డిమాండ్లు ఎన్నికల ముందు ఏఐటియుసి యూనియన్ మేనిఫెస్టో లోని 48 డిమాండ్లను నెరవేర్చేందుకు కృషి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విల్సన్.సుమన్, బుచ్చిరెడ్డి, సాయి కృష్ణ, కట్టుకోజుల శ్రీ,ను, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సిపిఎం పార్టీ డిమాండ్




**సి కె న్యూస్, బూర్గంపాడు డిసెంబర్ 17,**బూర్గంపాడు సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం సారపాక కార్యాలయంలో పాపినేని సరోజన అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు ఈ సమావేశానికి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి సమావేశంలో మాట్లాడుతూ...

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని అన్నారు. మహిళలకు బస్సు ఫ్రీగా అనేది తప్ప బస్సుల్ని పెంచలేదు మహిళలు ఇబ్బందులకు గురవుతున్నారు బస్సులో మహిళలు జుట్లు జుట్లు పట్టుకొని కొట్టుకునే పరిస్థితి ప్రభుత్వం తీసుకొచ్చిందని అన్నారు.

2500 ప్రతి మహిళలకు నెలకి ఇస్తాన న్నది అమలు చేయలేదు ఉపాధి కార్మికులకు 12000 ఇస్తానీ అమలు కాలేదు ఆడపడుచులకు తులం బంగారం ఇస్తానన్నారు అది ఇవ్వలేదని, కౌలు రైతులకు 12000 ఇస్తానన్నారు అది అమలు చేయలేదని, రెండు లక్షల రుణమాఫీ పూర్తి చేయలేదని,

ఇందిరమ్మ ఇల్లు ప్రతి ఒక్కరికి సర్వే చేసి నిరుపేద కుటుంబాలకి పారదర్శకంగా అందే విధంగా చూడాలని అన్నారు. 4వేల పింఛన్దారులకు ఇస్తానని, ఈనాటికి అమలు చేయలేదని, వికలాంగులకు 6వేలు ఇస్తానని అది అమలు కాలేదు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని లేని పక్షంలో ప్రజలతో పెద్ద ఎత్తున రానున్న కాలంలో పోరాటాలు ఉద్యమాలు చేస్తామని అన్నారు

ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు, మండల కమిటీ సభ్యులు భయ్యా రాము, పాండవుల రామనాథం, ఎస్.కె అబిదా, గుంటక కృష్ణ, తదితరులు పాల్గొన్నారు

# పేదవాడు ఉన్నంతవరకు ఎర్రజెండా పోరాడుతూనే ఉంటుంది

బి. అయోధ్య(సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు)



**సి కె న్యూస్, పినపాక నియోజకవర్గం డిసెంబర్ 17,**పేదవాడు ఉన్నంతవరకు ఎర్రజెండా వారి హక్కుల కోసం నిరంతరం పోరాడుతూనే ఉంటుందని ,., సిపిఐ పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తుందని అధికారం వున్నా లేకున్నా పేద ప్రజల పక్షానసిపిఐ పని చేస్తుందని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి అయోధ్య అన్నారు. మంగళవారం నాడు శివాలింగాపురం గ్రామంలో ఏ.ప్రవీణ్, అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా బి అయోధ్యగారు హాజరై మాట్లాడుతూ.... శివలింగపురం బి2 శాఖ గ్రామంలో పూర్తిగా పేద,మధ్యతరగతి , పెద ప్రజలు,గిరిజనులు ఎక్కువగా వున్నటువంటి ప్రాంతం, మున్సిపాలిటీ కావడం వలన వందరోజుల పని లేక మహిళలు, గ్రామ ప్రజలు సుదూర ప్రాంతాలకు వెళ్లి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. మున్సిపాలిటీ గ్రామాల్లో పరిస్థితిలు అధ్వానంగా ఉన్నాయని సైడ్ కాలలు తీయడం లేదని, రోడ్ల వెంట చెత్తాచెదారం పేరుకుపోయిందని ,బ్లీచింగ్ పౌడర్ చల్లే పరిస్థితి లేదని, వీధి దీపాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపాలిటీలోని కొన్ని గ్రామాలను పంచాయతీగా చేయాలని మేము కూడా కోరుతున్నామన్నారు. మున్సిపాలిటీ ప్రజల బాధలను పట్టించుకునే పరిస్థితి లేదని, కేవలం బండారి గూడెం. సెంటర్ వరకే పరిమితం అవుతున్నారని శుభ్రం చేస్తున్నారని వారు అన్నారు. పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా పేద ప్రజల పక్షాన సిపిఐ పార్టీ నిరంతరం పని చేస్తుందని దీనిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందన్నారు. మున్సిపాలిటీ గ్రామాల్లో పరిస్థితి అధ్వానంగా ఉందని, సంబంధిత మునిసిపల్ శాఖ కనీసం కాలువలు శుభ్రం చేసే పరిస్థితి లేదని, మున్సిపాలిటీ అక్కడక్కడ పోయినటువంటి వీధిలైట్లు వెంటనే ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. సిపిఐ పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు అయిన సందర్భంగా వాడవాడల పార్టీ శతజయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్న లక్ష్మీకుమారి పట్టణ కార్యదర్శి దుర్గాల సుధాకర్, ఏఐటియుసి గౌరవ అధ్యక్షులు తోట రమేష్, ఏఐటియుసి కోశాధికారి కొత్తపల్లి సీతారాములు,ఆడబాల ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు

## దళిత జర్నలిస్ట్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు కాశపోగు జాన్ జన్మదిన వేడుకలు.


● వర్కింగ్ ప్రెసిడెంట్ రత్న కుమార్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),డిసెంబర్ 17,** దళిత జర్నలిస్ట్ ఫోరమ్ వ్యవస్థాపకులు కాశ పోగు జాన్ జన్మదిన వేడుకలు తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల దళిత జర్నలిస్టు ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ రత్నకుమార్ జిల్లా అధ్యక్షులు ఈదునూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ముందు ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ కార్యాలయం లో కేక్ కటింగ్ చేసి అందరికీ స్వీట్లు అందజేసి ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వర్కింగ్ ప్రెసిడెంట్ రత్నకుమార్ మాట్లాడుతూ ప్రతీ జిల్లాలో అక్రిడేషన్ కమిటీలో స్థానం కల్పించాలని దళిత బంధు పేరుతో గత ప్రభుత్వం మోసం చేసిందని తెలంగాణ ప్రస్తుత రాష్ట్రంలో అంబేద్కర్ అభయా హస్తం ద్వారా 12 లక్షల రూపాయలు మొదటి విడతలో దళిత జర్నలిస్టులకు అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు మొదటిగా దళితులకే కేటాయించాలని దళితుల జర్నలిస్టుల హక్కుల కొరకు అనేక పోరాటాలు చేస్తున్న వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు జాన్ అన్న పుట్టినరోజు వేడుకలు కొత్తగూడెంలో నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని ఈ సందర్భంగా బస్టాండ్ రైల్వే స్టేషన్లలో బీదవారికి యాచకులకు ఆహారం, త్రాగునీరు అందించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దళిత జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు ఈదునూరి బాలకృష్ణ భూపేష్ గోపి రవీందర్ వినోద్ కిరణ్ తదితరులు పాల్గొని జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## కార్పొరేషన్ ఏర్పాటు ప్రక్రియ వేగవంతం చేయాలి.

● అసెంబ్లీ సమావేశంలో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 17,** కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని కొత్తగూడెం, పాల్వంచ పట్టణాలు, పరిసర గ్రామాలను కలుపుతూ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్న తన ప్రతిపాదలపై ప్రభుత్వం సత్వర చర్యలు చేపట్టేవిదంగా చర్యలు తీసుకోవాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు స్పీకరును కోరారు. మంగళవారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లోకూనంనేని మాట్లాడుతూ కొత్తగూడెం, పాల్వంచ, పరిసర గ్రామాలను కలుపుతూ కార్పొరేషన్ ఏర్పాటుపై వన్ ఆఫ్ సెవెంటీ చట్టం అడ్డుగా ఉందని జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదన్నారు. 1950 ప్రెసెడెంషియల్ ఆర్డరుపై గతపాలకులకు, అధికారులకు సరైన అవగాహన లేకపోవడం, ఆర్డర్ అర్ధంచేసుకోవడంలో లోపంవల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయని, అదేవిధంగా పాల్వంచ మున్సిపాలిటీకి ఎన్నికల నిర్వహణకు ఆటంకంగా మారిందన్నారు. ఇలాంటి సాంకేతిక లోపాలను అధిగమించి కార్పొరేషన్ ఏర్పాటు, పాల్వంచ మున్సిపాలిటీకి ఎన్నికలు నిర్వహించాల్సి వుందన్నారు. పాల్వంచ కేటీపీఎస్లో 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని త్వరితగతిన ప్రారంభించాలని కోరుతున్నానన్నారు. కార్పొరేషన్ ఏర్పాటు విషయమై పలుమార్లు జిల్లా మంత్రుల సహకారంతో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, కార్పొరేషన్ ఏర్పాటుతో పారిశ్రామిక ప్రాంతాలైన కొత్తగూడెం, పాల్వంచ పట్టణాలతో పాటు పరిసర గ్రామాలు మరింత అభివృద్ధి సాదించేందుకు దోహదపడుతుందన్నారు.

## నెలలు గడిచిన బిల్లులు చెల్లించడం లేదు.

● లారీ ఓనర్స్ అసోసియేషన్ డిమాండ్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 17,** సింగరేణి నుండి బి టి పి ఎస్ వరకు బొగ్గుతోలకాలకు సంబంధించి 14 చక్రాలు లారీల ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం నాడు ప్రధాన రహదారి కాంటా వద్ద నిరసన వ్యక్తం చేశారు. కొన్ని నెలలుగా తమకు రావాల్సిన బొగ్గు తోలకం రవాణా బిల్లులను బిటిపిఎస్ కాంట్రాక్టర్ విడుదల చేయకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని లారీపై బతుకుతెరువు నిర్వహిస్తున్న లారీ డ్రైవర్లు, బొగ్గు ముఠా కార్మికులు బిల్లులు మంజూరు అవ్వక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇప్పటికైనా భద్రాద్రి పవర్ ప్లాంట్ కాంట్రాక్టర్ తమకు రావాల్సిన బిల్లులను చెల్లించాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి మద్దతుగా సిపిఐ బొగ్గు ముఠా కార్మిక సంఘం సంఘీభావం తెలిపింది. ఈ కార్యక్రమంలో లారీ ఓనర్స్, డ్రైవర్లు, కార్మికులు, వివిధ రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

# ఆకాంక్షిత జిల్లా అభివృద్ధి లక్ష్యసాధనకు బ్యాంకర్లు సహకరించాలి.




● డాక్టర్ ఏం పి తంగిరాల అడిషనల్ సెక్రటరీ డి ఎఫ్ ఎస్, జి ఓ ఐ.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),డిసెంబర్ 17,** జిల్లా లో వివిధ ఆర్థిక మద్దతు పథకాల లక్ష్య సాధనకు రుణాల అందించడంలో అన్ని బ్యాంకులు సహకరించాలని డాక్టర్ ఏం పి తంగిరాల అడిషనల్ సెక్రటరీ డి ఎఫ్ ఎస్, జి ఓ ఐ అన్నారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో నీతి అయోగ్ ఆకాంక్షిత జిల్లా కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ మరియు ప్రైవేటు బ్యాంకు అధికారులు మరియు జిల్లాలోని వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటీలతో కలిసి నిర్వహించారు. సమీక్ష సమావేశంలో భాగంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆకాంక్షిత జిల్లా అభివృద్ధిలో భాగంగా విద్య, వైద్య ఆరోగ్యశాఖ, సంవర్ధక శాఖ, గ్రామీణాభివృద్ధి సంస్థ, వ్యవసాయ శాఖ తదితర శాఖలలో జిల్లాలో చేపడుతున్న అన్ని కార్యక్రమాలను శాఖల వారీగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కేంద్ర సభ్యులకు వివరించారు. జిల్లాలో నీటి కుంటలు, కెనాల్ బండ్ ప్లాంటేషన్, మునగ సాగు మరియు మట్టితో ఇటుకల తయారీ వంటి కార్యక్రమాల గురించి కలెక్టర్ సభ్యులకు వివరించారు. ఎస్ ఐ టి బి ఐ బ్యాంకు వారు ఎం ఎస్ ఎం ఈ లకు కంపారిజన్ బయో గ్యాస్ ప్లాంట్ కోసం కెనరా బ్యాంక్, తేనెటీగల పెంపకం, డ్రాగన్ ఫ్రూట్ సాగు, జీడి పంట వంటి పంటల విస్తరణ, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, చిన్న తరహా పరిశ్రమలు, కమ్యూనిటీ పశువుల షెడ్లు తదితర అభివృద్ధి పనులు చేపట్టడానికి సహాయ సహకారం అందించాలని అడిషనల్ సెక్రటరీ, డీఎఫ్ఓ వారిని కోరారు. ఆకాంక్షిత క్రమంలో భాగంగా ఏఎంసీ రిజిస్ట్రేషన్, ఆసుపత్రులలో డెలివరీ, ఇప్పుడే పుట్టిన శిశువులకు తల్లిపాలు తాగించడం వంటి తదితర అంశాలలో పురోగతిపై అడిషనల్ సెక్రటరీ అధికారులను అభినందించారు.

అనంతరం డాక్టర్ ఏం పి తంగిరాల అడిషనల్ సెక్రటరీ డి ఎఫ్ ఎస్, జి ఓ ఐ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, పీఎం జనరల్ యోజన మరియు ముద్ర రుణాలు మంజూరు చేయాలన్నారు. జిల్లాలో ముద్ర లోన్ మంజూరు ఎందుకు తక్కువగా బ్యాంక్ అధికారులను అడిగారు.ఆర్థిక మద్దతు పథకాలకు సంబంధించి 100% లక్ష్యసాధనకు బ్యాంకర్లు ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. ఆకాంక్షిత జిల్లా అభివృద్ధిలో భాగంగా జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, నిన్న తరహా పరిశ్రమలు స్థాపించాలని అన్నారు.

ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకంలో భాగంగా జిల్లాలో ప్రధానమంత్రి సురక్ష యోజన, అటల్ పెన్షన్ యోజన, పిఎం జనధన్ యోజన పథకాలను పంచాయతీ సెక్రటరీలు అత్యధిక లక్ష సాధన చేసిన పదిమందికి జనవరి 26 రిపబ్లిక్ డే రోజున సన్మానం మరియు ప్రశంసా పత్రాలు అందజేపడతాయి అని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, సిపిఓ సంజీవరావు, లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ రెడ్డి, మరియు అన్ని బ్యాంకుల అధికారులు, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ట్రైబల్ మ్యూజియంను సందర్శించిన ఐటిడిఏ పీ ఓ.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ), డిసెంబర్ 17,** శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానమునకు వచ్చే భక్తులు స్వామివారి దర్శనం చేసుకుని నేరుగా ట్రైబల్ మ్యూజియంను సందర్శించుకునే విధంగా అందరి సహకారం తీసుకొని ముమ్మరంగా ప్రచారం గావించి అత్యధికంగా పర్యాటకులు వచ్చేలా సన్నాహాలు చేస్తున్నామని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.

మంగళవారం ఐటీడీఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంను ఆయన సందర్శించి మ్యూజియం సుందరీ కరణ కోసం జరుగుతున్న పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాతతరం ఇండ్ల నిర్మాణం మరియు గుడిసెలు, వారి యొక్క కల్చర్, ఆదివాసి వంటకాలు టూరిస్టులకు కనువిందు కలిగేలా చేపడుతున్న పనులు ముగింపు దశకు వచ్చాయని, ఈ మ్యూజియంను చూపరులకు ఆకర్షించే విధంగా డిజైనింగ్, మ్యూజియం ఎంట్రెన్స్ నుండి చుట్టుపక్కల మొత్తం సోలార్ లైట్లతో విద్యుత్ కాంతులు వెదజల్లేలా ఏర్పాట్లు చేస్తున్నామని, ఉదయం నుండి సాయంత్రం వరకు ఆదివాసి గిరిజనులకు సంబంధించిన వంటకాలు మరియు పిల్లలు పెద్దలు సరదాగా గడపడానికి ఆట స్థలాలు బోటింగ్ షికారు విలువిద్య క్రీడలకు సంబంధించిన ఏర్పాట్లు చేసి రాత్రిపూట గిరిజన సంస్కృతి సంప్రదాయాలకు సంబంధించిన కల్చరల్ ప్రోగ్రామ్స్ ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు కనుమరుగు కాకుండా నేటితరం గిరిజన యువతరానికి తెలియజేయడం కోసం మరియు ఆదివాసి గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలు ఖండాంతరాలకు వ్యాపించడానికి ఈ మ్యూజియం నెలకొల్పడం జరిగిందని అన్నారు.

ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఎఫ్డిసి ఉదయ్ కుమార్ ఏసీఎంఓ రమణయ్య, ఐటిసి జిఎం చంగల్ రావు, జేడీఎం హరికృష్ణ, జిపిఈఓ శ్రీనివాసరావు, ట్రైబల్ మ్యూజియం ఇంచార్జ్ వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## వెంటనే ప్రిన్సిపల్ పై తగిన చర్య తీసుకోవాలి.

**సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 18.** వలిగొండ మోడల్ స్కూల్ విద్యార్థునులపై కిరాతకంగా ప్రవర్తించి విద్యార్థులను కొట్టి చేతులు విరగడానికి కారణమైన ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలి -ఏఐవైఎఫ్

వలిగొండ మండలం లోని లోతూకుంట ఆదర్శ పాఠశాల లో సందర్శించిన అఖిల భారత యువజన సమాఖ్య యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్ మాట్లాడుతూ వలిగొండ మండలంలోని లోతుకుంట ఆదర్శ పాఠశాలలో విద్యార్థులు గురువారం రోజు ఉదయం రాగిజావ తాగే సమయంలో ఇంకా ఎంతసేపు తాగుతారని విద్యార్థుల పట్ల కిరాతకంగా ప్రవర్తిస్తూ చేతులపై కొట్టడంతో విద్యార్థులకు చేతులు విరగడం జరిగిందని ప్రిన్సిపాల్ పై వెంటనే చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలని అన్నారు

అదేవిధంగా విద్యార్థులతో మాట్లాడే సందర్భంలో ఇలాంటి ఘటనలు ఇంతకుముందు కూడా జరిగాయని మాకు తెలిసింది అని విద్యార్థులకు పూర్తిగా నయం అయ్యే వరకు ప్రభుత్వమే చికిత్స అందించాలని కోరారు

అదేవిధంగా ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి సుద్దాల సాయికుమార్ మాట్లాడుతూ పాఠశాలలో మధ్యాహ్న భోజనం అందిస్తున్న భోజనంలో నాణ్యత లేని కారణంగా విద్యార్థులు ఇంటి నుంచి లంచ్ బాక్సులు తెచ్చుకుంటున్నారని వాటిపైన కూడా దృష్టి పెట్టి మధ్యాహ్న భోజనం అమలులో నూతన డైట్ అమలు చేయాలని అన్నారు

యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు వరుణ్ గౌడ్




మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అనేక మౌలిక సౌకర్యాలు కల్పిస్తున్న టీచర్లు చేసే తప్పిదాల వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని ఇలాంటి ఘటనలు జరగకుండా చూసుకోవాలన్నారు అనంతరం మండల విద్యాధికారి భాస్కర్ గారికి విద్యారంగ సమస్యల పై వినతి పత్రం అందజేయడం జరిగింది

ఈ కార్యక్రమంలో విద్యార్థి, యువజన సంఘాల నాయకులు ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు బూడిద సాయి చరణ్, గణేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు బుగ్గ ఉదయ్,ఓర్స్ మనోజ్, అరుణ్, లింగస్వామి, దుర్గ, బాల్ నరసింహ, రవి, మధు తదితరులు పాల్గొన్నారు

## దుబాయ్ డెలివరీ బాయ్స్ ఉద్యోగాలకై నిర్వహించు ఇంటర్వ్యూకు హాజరు కావాలి ....

**జిల్లా ఉపాధి అధికారి ఎన్. మాధవి**

**ఇండియన్ టూ వీలర్ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి**

**ఈ నెల 20న నిర్వహించు ఇంటర్వ్యూకు హాజరు కావాలి**

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, డిసెంబర్ 17:**దుబాయ్ (%ఖాూజు%) లో డెలివరీ బాయ్స్ గా పని చేయుటకు బైక్ రైడర్స్ కోసం ఈ నెల 20న హైదరాబాద్ విజయనగర కాలనీ లోని మల్లేపల్లి ఐ.టి. ఐ. క్యాంపస్ లో టాం కాం ద్వారా నిర్వహించు ఇంటర్వ్యూ కు ఆసక్తి, అర్హత గల వారు హాజరు కావాలని జిల్లా ఉపాధి అధికారి ఎన్. మాధవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ ప్రభుత్వ కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగారాల శాఖ క్రింద నమోదు చేయబడిన రిక్రూట్మెంట్ ఏజెన్సీ టామ్ కామ్ అని, దీని ద్వారా తెలంగాణ నుండి అర్హత, నైపుణ్యం కలిగిన వారికి ఉద్యోగాలు కల్పించేందుకు విదేశాలలో ప్రభుత్వ, ప్రైవేట్ రిజిస్టర్డ్ ఏజెన్సీలతో భాగస్వామ్యం కుదుర్చుకున్నదని తెలిపారు.

అభ్యర్థులు 21 నుండి 38 సంవత్సరాల వయస్సు కలిగి తప్పనిసరిగా కనీసం పదవ తరగతి ఉత్తీర్ణులై, 3 సంవత్సరాల పాతది డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, ఇంటర్వ్యూ కు ఒరిజినల్ పాస్ పార్ట్ తప్పని సరిగా తీసుకురావాలని సూచించారు.

మరిన్ని వివరాలకు 9440050951 / 9440049861 / 94400 51452 నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి ఆ ప్రకటనలో తెలిపారు.

## లగచర్ల లో.రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తేయాలి

● రాష్ట్రంలో రజాకార్ల పరిపాలన కనిపిస్తుంది.

● బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి డిమాండ్ .



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 18.)** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు వినతి పత్రం టిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో అందజేస్తూ మీడియా ద్వారా మాట్లాడుతూ

కాంగ్రెస్ ప్రభుత్వం లగచర్ల రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని బీఅర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మల వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు. లగచర్ల రైతులపై అక్రమ కేసులు పెట్టడమే కాకుండా థర్డ్ డిగ్రీ ఉపయోగించి.జైలులో పెట్టడాన్ని నిరసిస్తూ.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు.మంగళవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఉదయం 11 గంటలకు పూలమాలవేసి వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ రైతుల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎక్కడికక్కడ నిలదీయాలన్నారు.

నిరంకుశ పాలనను నిరసిస్తూ. ప్రజలంతా అన్నదాతలకు మద్దతు తెలుపాలన్నారు.కాంగ్రెస్ పార్టీ అమానవీయ,అణచివేత ధోరణిని నిరసిస్తూ.ప్రజలు రైతులకు మద్దతు తెలుపాలన్నారు. రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేసి.జైలులో నిర్బంధించిన రైతులను విడుదల చేసే వరకు పోరాటం చేస్తామన్నారు.రైతులపై పెట్టిన కేసులు ఎత్తివేసేందుకు చేపట్టే ఉద్యమంలో ప్రజాస్వామిక వాదులు,వివిధ సంఘాలు,కుల సంఘాలు,ప్రజా సంఘాలు,విద్యార్థి సంఘాలు,మహిళా సంఘాలు, కవులు,కళాకారులు,రచయితలు అందరూ భాగస్వాములు కావాలన్నారు.రైతు లేనిది రాజ్యం లేదన్నారు.రైతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఎండి అప్రోజ్ మాజీ జెడ్పిటిసి మొగుళ్ల శ్రీనివాస్ మాజీ మండలాధ్యక్షులు దేగల పాండు యాదవ్ మాజీ సర్పంచులు పలుసం రమేష్ ఏనుగు అంజిరెడ్డి నాయకులు కొమురెల్లి బాలకృష్ణారెడ్డి పైళ్ల మల్లారెడ్డి బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు పలుసం రాజు ఐటిపాముల ప్రభాకర్ కొండూరు వెంకటేశం పోలేపాక సత్యనారాయణ బొడిగె లింగస్వామి పబ్బు స్వామి పల్లెర్ల రామచందర్ సుదర్శన్ ఈతప నరసింహ మల్లేశం కళ్లెం మారయ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్లు సమాజానికి స్ఫూర్తి ప్రదాతలు ....

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ప్రతి శుక్రవారం ప్రభుత్వ ఆసుపత్రిలో సీనియర్ సిటిజన్స్ కు ప్రత్యేక వైద్య శిబిరం
- వారం రోజులలో కలెక్టరేట్ లో సీనియర్ సిటిజన్స్ కు ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు
- ప్రతి నెలా సీనియర్ సిటిజన్స్ టాక్స్ తో నూతన ఉద్యోగులకు మార్గదర్శకం చేయాలి
- జాతీయ పెన్షనర్స్ డే కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, డిసెంబర్ 17:**పెన్షనర్లు సమాజానికి స్ఫూర్తి ప్రదాతలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.
మంగళవారం జాతీయ పెన్షనర్స్ డే సందర్భంగా స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పెన్షనర్స్ డే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొన్నారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మా కుటుంబం నాలుగు తరాలుగా ప్రభుత్వం తరపున ప్రజలకు సేవ చేస్తున్నామని, పెన్షనర్లు సమాజానికి స్ఫూర్తి ప్రదాతలని, కష్టాలు ఉన్నప్పుడు, ఆపద సమయాల్లో పెద్దలు ఇచ్చే సలహాలతోనే వాటి నుంచి బయట పడతామని తెలిపారు.
గత కొన్ని సంవత్సరాలుగా వేలాది మంది పడిన శ్రమ ఫలితంగా నేడు సమాజానికి ఒక చక్కటి వ్యవస్థ అందుబాటులో ఉందని అన్నారు. ఒక దరఖాస్తు మా దగ్గరికి వస్తుందంటే అది పరిష్కారమవుతుందని గతంలో అధికారులు చూపించిన నమ్మకం మాత్రమేనని అన్నారు. నేడు జరుగుతున్న అభివృద్ధి గత కొన్ని సంవత్సరాలుగా మీరు చేసిన కృషి ఫలితమేనని అన్నారు.
జిల్లా ఆసుపత్రిలో పెన్షనర్లు, సీనియర్ సిటిజన్స్ కు వైద్య చికిత్స అందించేందుకు ప్రతి శుక్రవారం ప్రత్యేక విభాగం పని చేస్తుందని, సీనియర్ సిటిజన్స్ కు అవసరమైన ఐదు, ఆరు రకాల ప్రత్యేక వైద్యులు ఒకే చోట అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తారని, దీనిని వినియోగించుకోవాలని, ఈ సేవలపై విస్తృతంగా ప్రచారం చేయాలని కలెక్టర్ కోరారు.
సీనియర్ సిటిజన్స్ కోసం జిల్లా కలెక్టరేట్ లో ర్యాంప్ పక్కన ప్రత్యేకంగా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేస్తున్నామని, కలెక్టరేట్ లో సీనియర్ సిటిజన్స్ కు ఏ శాఖతో పని ఉన్నప్పటికీ ఒకే దగ్గర దరఖాస్తులు తీసుకొని, వాటిని సంబంధిత శాఖలకు కేటాయించి పరిష్కారం అయ్యేలా చూస్తామని, వారం రోజుల వ్యవధిలో ఈ వ్యవస్థను ఏర్పాటు చేస్తామని అన్నారు.
పెన్షనర్స్, సీనియర్ సిటిజన్స్ కోసం అనువైన స్థలాన్ని ఎంపిక చేసి అప్పగించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. పెన్షనర్స్ అనుభవం ఉపయోగించుకునేందుకు ప్రతి నెలా కలెక్టరేట్ లో సీనియర్ సిటిజన్స్ టాక్ ఏర్పాటు చేస్తున్నామని, ఈ కార్యక్రమంలో పెన్షనర్స్ వచ్చి నూతన ఉద్యోగులకు తమ అనుభవాలు అందించాలని కలెక్టర్ కోరారు.
ముందుగా పెన్షనర్స్ తమ అభిప్రాయాలను తెలియజేసారు. అనంతరం జిల్లా కలెక్టర్ పెన్షనర్ లను సన్మానించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా. కళావతి బాయి, జిల్లా కోశాధికారి ఎస్విఎస్ నర్సింహా, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కళ్యాణం కృష్ణయ్య, రాష్ట్ర కార్యదర్శి పైడిపల్లి శరత్ బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. సుబ్బయ్య, సబ్ ట్రెజరీ అధికారి మోదుగు వేలాద్రి , సీనియర్ సిటిజన్స్ అధ్యక్షులు వెలిగేటి చంద్రమోహన్ , జిల్లా ఆరోగ్య అధికారి నారాయణమూర్తి, రిటైర్డ్ ఉద్యోగ సంఘ జిల్లా నాయకులు తాళ్లూరి వేణు , టి.జనార్ధన్ , సాంబశివరావు , దుర్గాదేవి , రఘుపతి రెడ్డి , కాజా ముయుద్దీన్ ,ఎస్.పూర్ణచంద్రరావు , సి.బాబురావు , టి.జగన్మోహన్రావు , ఎం.సత్యనారాయణ , ఎన్.కృష్ణమోహన్ , వి.బాబురావు , ఆర్.వెంకటనారాయణ , రమేష్ , రాధాకృష్ణ , హనుమంతరావు , కృష్ణమూర్తి , ఆదినారాయణ , బసవరావు , బాబురావు , ఎం.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించిన యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు నవీన్ రాథోడ్.

- పలు పాఠశాలలను సందర్శించి, మధ్యాహ్న భోజనం గురించి ఆరా తీసిన యూత్ కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ నవీన్ రాథోడ్.



**సికె న్యూస్ ప్రతినిధి జూలూరుపాడు :**తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మరియు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వేను వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గం జూలూరుపాడు మండల పరిధిలోని పాపకొల్లు, అన్నారుపాడు, రాజారావుపేట, వెనక తండా గ్రామాల్లో గ్రామపంచాయతీ కార్యదర్శులు మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు తెలియజేసిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నవీన్ రాథోడ్.
అనంతరం పలు ప్రాథమిక పాఠశాలలను సందర్శించిన యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు నవీన్ రాథోడ్ ఉపాధ్యాయులతో కలిసి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు, విద్యార్థులకు నాణ్యమైన మరియు పౌష్టిక ఆహారాన్ని ఇవ్వాలని, విద్యార్థుల ఆహారం పట్ల శ్రద్ధ వహించాలని, ఉపాధ్యాయులకు తెలియజేశారు.
ఈ సందర్భంగా సర్వేలో పాల్గొన్న యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు నవీన్ రాథోడ్ గ్రామ ప్రజలతో మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని, ఇప్పటికే అర్హులైన ప్రతి ఒక్కరికి రెండు లక్షల రైతు రుణమాఫీ చేశామని, సన్న రకాల వడ్లకు రూ. 500 బోనస్ ఇచ్చామని,200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం,500లకే గ్యాస్ సిలిండర్,10 లక్షల వరకు ఉచిత వైద్య సదుపాయం, విద్యార్థులకు డైట్ చార్జీ మరియు కాస్మెటిక్ చార్జెస్ పెంపుదల, ఉద్యోగాల భర్తీ అదేవిధంగా మరికొన్ని రోజుల్లోనే భూమిలేని నిరుపేదలకు 12000 రూపాయలు, కొత్త సంవత్సరానికి అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు చేయబోతున్నామని తెలియజేస్తూ, ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని,ఇది ఇందిరమ్మ రాజ్యం పేద ప్రజల రాజ్యమని హర్షం వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమంలో మండల సేవాదళ్ అధ్యక్షులు వాంకుడోత్ కిషన్ నాయక్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొమ్మినేని రాంబాబు, ధర్మరాజుల వెంకటనారాయణ, ధారావత్ చందా నాయక్, దోప్పా నరసింహారావు, ధారావత్ రాములు, బానోత్ క్రాంతి కుమార్, ధరావత్ నవీన్ కుమార్, జమలయ్య, తిరుపతిరావు, నరేష్ మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని లక్ష్మీ భవాని కీర్తికి మెరుగైన వైద్యం అందించాలి - మాజీ ఎంపీ నామ డిమాండ్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:**ఖమ్మం జిల్లా బీసీ గురుకుల పాఠశాలలో చదువుతున్న లక్ష్మీ భవాని కీర్తి అనే విద్యార్థిని ఎలుకల దాడికి గురై గాయాలపాలైన ఘటనపై మంగళవారం నామ నాగేశ్వరరావు ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. విద్యార్థిని ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని తక్షణమే మెరుగైన వైద్యం అందించాలని నామ డిమాండ్ చేశారు. గురుకుల హాస్టళ్లలో విద్యార్థులకు సరైన మౌలిక వసతులు, మంచి ఆహారం అందకపోవడం వల్ల విద్యార్థులు అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని, ఎలుకలు కొరికి విద్యార్థులు ఆస్పత్రిపాలవడం అత్యంత బాధకరమని ఆవేదన వ్యక్తం చేశారు. గురుకుల హాస్టళ్లలో శుభ్రత, ఆహారం నాణ్యతపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలని, విద్యార్థుల ఆరోగ్యం, భద్రత విషయంలో నిర్లక్ష్యం తగదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి హాస్టళ్లలో మౌలిక వసతులు మెరుగుపరచాలని, విద్యార్థుల కోసం పటిష్టమైన ఆరోగ్య భద్రతా చర్యలు తీసుకోవాలన్నారు.

## విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు....



- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- విధులకు గైర్హాజరైన వైద్యుల పట్ల ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్
- పి.హెచ్.సి వైద్యులపై చర్యలు తీసుకోవాలని డి.ఎం.హెచ్.ఓ. కు ఆదేశం
- వైద్యుల హాజరు వివరాలను నిరంతరం పర్యవేక్షించాలి
- వైద్యులు సమయపాలన తప్పనిసరిగా పాటించాలి
- రఘునాథపాలెం మండలం మంచుకొండ పి.హెచ్.సి. ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, డిసెంబర్ 17:**
విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, పనిచేయడం ఇష్టం లేకపోతే సెలవుపై వెళ్లాలని, అనవసరంగా ప్రజలను ఇబ్బంది పెట్టవద్దని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.
మంగళవారం రఘునాథపాలెం మండలం మంచుకొండ పి.హెచ్.సి. ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు .
మంచుకొండ పి.హెచ్.సి. కు మధ్యాహ్నం మూడు గంటలకు చేరుకున్న కలెక్టర్ 15 మంది సిబ్బందికి గాను కేవలం ముగ్గురు ఉండటాన్ని గమనించారు. డ్యూటీ టైంలో ఇద్దరు డాక్టర్లు ఆస్పత్రిలో గైర్హాజరు కావడాన్ని కలెక్టర్ తీవ్రంగా పరిగణిస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు.
ఆస్పత్రి విధులలో ఉండాల్సిన డాక్టర్లు ఎక్కడ ఉన్నారంటూ కలెక్టర్ అక్కడ సిబ్బందిని ప్రశ్నించారు. వైద్యులతో చరవాణిలో మాట్లాడిన కలెక్టర్ పని చేయడం ఇష్టం లేకపోతే సెలవుపై వెళ్లాలని, అనవసరంగా ప్రజలను ఇబ్బందులకు గురి చేయవద్దని, ప్రభుత్వ ఆసుపత్రిని నమ్మి వచ్చే పేదల పరిస్థితి గురించి ఆలోచించక పోవడం విధుల పట్ల స్పష్టమైన నిర్లక్ష్య వైఖరి అని కలెక్టర్ అన్నారు.
విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వైద్యులపై వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డీ.ఎం.హెచ్.ఓ. ను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా పీహెచ్సీలలో డ్యూటీ పీరియడ్ లో వైద్యుల హాజరును డీఎంహెచ్ఓ నిరంతరం పర్యవేక్షించాలని, డ్యూటీ పీరియడ్ లో వైద్యులు తప్పని సరిగా ఆసుపత్రులలో అందుబాటులో ఉండాలని అన్నారు.
ఆసుపత్రిలో ఔట్ పేషెంట్ సేవలు, వైద్య సిబ్బంది హాజరు రిజిస్టర్, ల్యాబ్ పరీక్ష నమూనాల రిజిస్టర్లను, మందుల నిల్వలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. వార్డులలో రోగుల వివరాలను అడిగారు. ఆసుపత్రిలో ప్రసూతి మహిళా సేవలను, వైద్య సేవలను మెరుగుపరచాలని, డాక్టర్లు సమయ పాలన పాటించాలని కలెక్టర్ ఆదేశించారు.
రోజుకు ఎన్ని ఓ.పి.లను చూస్తున్నారు, ఎంత మంది ప్రసూతి మహిళలకు ఆరోగ్య బలమైన మందులు అందిస్తున్నారు, ప్రభుత్వ ఆసుపత్రిలో నార్మల్ డెలివరీలను పెంచుటకు గర్భిణులను ప్రోత్సహించాలని వైద్య సిబ్బందికి సూచించారు.
ఆసుపత్రిలో పేషెంట్లకు నాణ్యమైన వైద్య సేవలు అందించి వచ్చిన రోగులకు సాంత్వన కలిగించేలా వ్యవహరించాలని, మంచి మాటలతో వైద్య సేవలు అందించి వారికి నమ్మకం కల్పించాలని వివరించారు.
ఆసుపత్రి లోని పేషెంట్ లతో ఆరోగ్య వివరాలు, హాస్పిటల్ సిబ్బంది వ్యవహరించే తీరును అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా స్థానికంగా వచ్చే వ్యాధ్యుల పట్ల అవగాహన ఉండాలన్నారు.
జిల్లా కలెక్టర్ తనిఖీ సందర్భంగా వైద్యాధికారులు, ఆరోగ్య కేంద్ర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నేలకొండపల్లి,ముదిగొండ పోలీస్ స్టేషన్లను సందర్శించిన పోలీస్ కమిషనర్




**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:**నేలకొండపల్లి,ముదిగొండ పోలీస్ స్టేషన్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సందర్శించారు. మంగళవారం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ గారు స్టేషన్ నిర్వహణ, పోలీసుల పనితీరు, సెక్టార్ అధికారుల విచారణ నివేదికలు, జనరల్ డైరీ రికార్డులను పరిసరాలను పరిశీలించారు. పిటిషన్ విచారణలకు సంబంధించి సిబ్బందితో మాట్లాడారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అయిన కేసులు, డయల్ 100 కాల్స్ ప్రతిస్పందన సమయం, %ఐజ% షీట్, సస్పెక్ట్ షీట్‌లు, %చీదీఔ% అమలు, %జజజ% పిటిషన్‌లు పెండింగ్ ఆంశాలను పరిశీలించారు.
ఈ సందర్భంగా ఇటీవల వృద్ధ దంపతులను పథకం ప్రకారం హత్య చేసిన నిందుతులను పట్టుకునేందుకు కేసును చాలెంజ్ గా తీసుకొని చెధించిన పోలీస్ సిబ్బందికి జ్ఞాపికను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పకడ్బంది ప్రణాళికతో అందుబాటులో వున్న సాంకేతికన వినియోగించి కీలకమైన హత్య కేసును అనతికాలంలోనే చేధించారని అన్నారు. అదేవిధంగా సరిహద్దు ల నుండి అక్రమ రవాణా ను నియంత్రించేందుకు వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలని అన్నారు. స్టేషన్ హౌస్ మేనేజ్‌మెంట్, పోలీస్ స్టేషన్ నిర్వహణ, సెక్టార్ ఆఫీసర్ల భాధ్యతలు, రెగ్యులర్ రోల్ కాల్ విధిగా అమలు చేయాలని సూచించారు. పెట్రో కార్, బీట్ డ్యూటీ సిబ్బంది ఏవిధమైన విధులు నిర్వహిస్తున్నారు? పాత నేరస్థుల నివాసాలను కదలికలను ఏవిధంగా గుర్తిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ప్రసాద్ రావు, ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి , సిఐలు సంజీవ్, మురళి, రాజు ఎస్సైలు పాల్గొన్నారు.

## మన దేశ ఎగుమతుల్లో సూక్ష్మ, చిన్న పరిశ్రమల ప్రాధాన్యం ఎంత..?

ఏ మేరకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇస్తున్నారు..?

**పార్లమెంట్ లో ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి**

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం :**భారత దేశం నుంచి జరిగే ఎగుమతుల్లో సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల రంగం ప్రాధాన్య శాతం ఏ విధంగా ఉందని, చిన్న తరహా పరిశ్రమలకు ఎలాంటి ప్రోత్సాహకాలు అందిస్తున్నారని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి లోక్ సభలో ప్రశ్నించారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందర్భంగా.. మంగళవారం ఆయన ఈ మేరకు ప్రశ్న సంధించారు. దీనికి కేంద్ర వాణిజ్యం, పరిశ్రమల శాఖల సహాయ మంత్రి జితిన్ ప్రసాద లిఖితపూర్వక సమాధానమిచ్చారు. సూక్ష్మ, చిన్న, మరియు మధ్యతరహా పరిశ్రమ (ఎంఎస్ఎంఈ)ల ఉత్పత్తి ఆధారంగా 2021-22లో 45.03 శాతం కాగా..2023-24 నాటికి 45.73 శాతంగా ఉన్నట్లు తెలిపారు.



ఈ రంగంలో ఉత్పత్తులు, సేవల మార్కెట్ సామర్థ్యాన్ని పెంచడం కోసం 1996లో అంతర్జాతీయ సహకార పథకం ప్రారంభించబడిందని, విదేశాల్లో వాణిజ్య ప్రదర్శనలు/కొనుగోలుదారుల సమావేశాలు వర్క్‌షాప్‌లను నిర్వహించడాన్ని సులభతరం చేసినట్లు చెప్పారు.
ప్రత్యేకంగా రీయింబర్స్‌మెంట్..
ఎగుమతిదారులకు రీయింబర్స్‌మెంట్ లభిస్తుందని, దేశవ్యాప్తంగా 65 ఎగుమతి సులభతర కేంద్రాలు (%జుఖీజ%) ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇప్పటివరకు రూ. 12,788 కోట్లు కేటాయించామని.. అనేక పథకాల ద్వారా ఎగుమతులను ప్రోత్సహిస్తున్నామని, వాణిజ్య, మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని అన్నారు.
టెక్స్‌టైల్స్ రంగ%శీ%లో కొన్ని వస్తువులను ప్రోత్సహించడానికి రాష్ట్ర, కేంద్ర పన్నులను 2019 నుండి అమలు చేస్తున్నామని,
స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని (%ఖీూూ%)పెంచేలా..ప్రోత్సహిస్తున్నామని అన్నారు.
ప్రతి జిల్లాలో ఇలా..
ప్రతి జిల్లాలో ఎగుమతి సంభావ్యత ఉన్న ఉత్పత్తులను గుర్తి0చి, ఎగుమతి చేయడం, ఉపాధిని కల్పించడానికి స్థానిక ఎగుమతిదారులు, తయారీదారులకు మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది సెప్టెంబర్ లో ట్రేడ్ కనెక్ట్ ఇప్లాట్‌ఫారమ్‌ను ప్రారంభించబడిందని, అంతర్జాతీయ వాణిజ్యంపై సమగ్ర సమాచారం అందిస్తూ.. నిరంతరం ప్రోత్సహిస్తున్నామని ఖమ్మం ఎంపీకి వివరించారు.

## మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

- ఖమ్మం రూరల్ మండలంలో 54 మంది లబ్ధిదారులకు రూ. 15,89,500 విలువ చేసే చెక్కుల పంపిణీ
- తిరుమలాయపాలెం మండలంలో 35మంది లబ్ధిదారులకు రూ. 13,43,000 విలువ చేసే చెక్కుల పంపిణీ
- చెక్కులను అందచేసిన క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణ కుమారి




**సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం :** తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం క్యాంప్ కార్యాలయంలో మంగళవారం సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ చెక్కులను మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణ కుమారి లబ్దిదారులకు అందించారు. ఖమ్మం రూరల్ మండలంలో 54 మంది లబ్ధిదారులకు రూ. 15,89,500 విలువ చేసే చెక్కులను, తిరుమలాయపాలెం మండలంలో 35మంది లబ్ధిదారులకు రూ. 13,43,000 చెక్కులను పంపిణీ చేశారు. మొత్తంగా 89మంది లబ్దిదారులకు రూ. 29,32,500 విలువ చేసే చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కళ్లెం వెంకట్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కర్లపూడి భద్రకాళి, తిరుమలాయపాలెం మాజీ ఎంపీపీ మంగీలాల్ , ఒకటవ డివిజన్ కార్పొరేటర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## జమిలి వెనుక నియంత పాలన కుట్ర

- కమ్యూనిస్టుల అవసరం పెరుగుతుంది
- ఏడాది పొడవునా శత వసంతాల సంబురాలు..
- సిపిఐ సమావేశంలో బాగం హేమంతరావు




**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం :** జమిలి ఎన్నికల వెనుక బిజెపి కుట్ర దాగి ఉందని నియంతృత్వం వైపు మోడీ ఆలోచనలు సాగుతున్నాయని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు ఆరోపించారు. బిజెపి, ఆర్ఎస్ఎస్లు జమిలి ఎన్నికలలో మతోన్మాదం ద్వారా లబ్ది పొందాలని చూస్తున్నాయని ఇది దేశ ఫెడరల్ స్ఫూర్తికి విరుద్దమన్నారు. చింతకాని, కొణిజర్ల మండలాలు, పాలేరు, ఖమ్మం నియోజక వర్గాల సిపిఐ సంయుక్త సమావేశం మంగళవారం స్థానిక గిరిప్రసాద్ భవన్లో మహ్మద్ సలాం అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన హేమంతరావు మాట్లాడుతూ గడిచిన 11 సంవత్సరాలుగా బిజెపి భారత రాజ్యాంగాన్ని మార్చేందుకు ప్రయత్నిస్తూనే ఉందని తాము ఈ దేశాన్ని శాశ్వతంగా పాలించాలన్నదే బిజెపి, ఆర్ఎస్ఎస్ల లక్ష్యమని ఆరోపించారు. భారతదేశం సువిశాల ప్రజాస్వామిక దేశమని విభిన్న మతాల, భాషల, సంస్కృతుల సమ్మేళనమని ప్రాంతానికో భావన ఉండే ఈ దేశంలో జమిలి ఎన్నికలు ప్రజాభిప్రాయాన్ని ప్రస్ఫూటింపచేయలేవన్నారు. ఇప్పటికే మత చిచ్చుకు తెరలేపిన బిజెపికి దేశ రాజ్యాంగంపై నమ్మకం లేదన్నారు. ప్రపంచ వ్యాప్తంగా మారిన రాజకీయ, ఆర్థిక, సామాజిక పరిస్థితుల నేపథ్యంలో కమ్యూనిస్టుల అవసరం పెరుగుతుందని హేమంతరావు తెలిపారు. దేశంలో పాలన కార్పొరేట్లు, సంపన్న వర్గాల కోసమే సాగుతుందన్నారు. దేశంలో కమ్యూనిస్టులు బలంగా ఉన్నప్పుడు పేదలు, కార్మికులకు అనుకూలమైన చట్టాలు వచ్చాయని ప్రస్తుతం పేదల కోసం ఉన్న పథకాలు కమ్యూనిస్టుల పోరాట ఫలితంగా వచ్చినవే అన్నారు. పెరుగుతున్న ఆర్థిక అంతరాలు, నిర్బంధాలు, సంపన్న అనుకూల శాసనాలు, వ్యవసాయ రంగం సంక్షోభం, కార్పొరేటీకరణ కారణంగా ప్రజలు కమ్యూనిస్టులు బలంగా ఉంటే ఈ పరిస్థితి ఉండేది కాదన్న భావనలో ఉన్నారని హేమంతరావు తెలిపారు. కమ్యూనిస్టులు బలపడటం చారిత్రిక అవసరమన్నారు. 1925 డిసెంబర్ 26న ఆవిర్భావించిన భారత కమ్యూనిస్టు పార్టీ శత వసంతంలోకి అడుగుపెడుతుందని, శత సంవత్సర సంబురాలను ఏడాది పొడవునా నిర్వహించనున్నట్లు హేమంతరావు తెలిపారు. డిసెంబర్ 26న ఖమ్మంలో రెడ్ షర్ట్ వాలంటీర్ల కవాతు, వేలాది మందితో ప్రదర్శన నిర్వహించనున్నట్లు తెలిపారు. వంద సంవత్సరాల పోరాట చరిత్ర, సాధించిన విజయాలు, పోరాట ఘట్టాలను నేటి తరానికి తెలియజేసేందుకు సభలు, సమావేశాలు, సెమినార్లు నిర్వహించనున్నామన్నారు. నాటి పోరాట ఘట్టాలను తెలియజేసేందుకు సాహిత్య, సంస్కృతిక రంగాలను వినియోగించుకోనున్నామని హేమంతరావు తెలిపారు. డిసెంబర్ 30న నల్లగొండలో శత సంవత్సర ప్రారంభ సభ జరుగుతుందన్నారు. ఈ సభకు ఖమ్మంజిల్లా నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలను తరలించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, యర్రాబాబు, ఎస్ కె జానిమియా, కొండపర్తి గోవిందరావు, సిద్దినేని కర్ణకుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, తోట రామాంజనేయులు, పగడాల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# నమ్మకం పెంచుతూ వ్యాపారం విస్తరించాలి....



**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ప్లాస్టిక్ ప్లేట్లు, కవర్ల వాడకం నివారించాలి**

**ఇందిరా మహిళా శక్తి యూనిట్ లను క్షేత్ర స్థాయిలో సందర్శించిన జిల్లా కలెక్టర్**

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, డిసెంబర్ 17:**
ప్రజలలో నమ్మకం కలిగిస్తూ వ్యాపారాలను విస్తరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఇందిరా మహిళా శక్తి పథకం యూనిట్ లబ్దిదారులకు సూచించారు.
మంగళవారం సింగరేణి మండలంలో ఇందిరా మహిళా శక్తి పథకం క్రింద స్వశక్తి మహిళా సంఘాలు ఏర్పాటు చేసిన వివిధ యూనిట్ లను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పరిశీలించారు.
కారేపల్లిలో ఇందిర మహిళా శక్తి పథకంలో విజేత ఎస్.హెచ్.జి మహిళ సమైక్య సభ్యురాలు కె. కళమ్మకు మంజురైన యూనిట్ మణి హెూమ్ ఫుడ్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రారంభించారు.
వెన్నెల గ్రామ గ్రూప్ సంఘం సభ్యురాలు కళావతి ఉపేందర్ కు మంజూరై నడుపుతున్న యూనిట్ వెంకటేశ్వర ఆటోమొబైల్ షాపు ను, సాయిరాం ఎస్.హెచ్.జి సమైక్య సభ్యురాలు టి. రూపకు మంజురై నడుపుతున్న వర్ష బ్యూటి పార్లర్ సెంటర్ ను, ఇందిర ప్రియదర్శిని గ్రూప్ సభ్యురాలు గంగరబోయిన లక్ష్మీ కాంతమ్మ సత్యంకు మంజూరైన యూనిట్ మురళీ మెస్, వెజ్ అండ్ నాన్ వెజ్ కర్రీ పాయింట్ ను కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సందర్శించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, మణి హెూం ఫుడ్ దగ్గర ఏ పదార్దాలు అమ్ముతున్నారు, యూనిట్ ఏర్పాటుకు ఎంత ఖర్చు అవుతుంది, పిల్లలు ఏం చదువుకున్నారు వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు.
వర్ష బ్యూటీ పార్లర్ వ్యాపారం ఎలా నడుస్తుంది, పెళ్ళి సమయంలో మేకప్ పనులు ఎలా ఉంటాయి, మేనిక్యూర్ పెడిక్యూర్ వంటి కొత్త సేవలు అందించాలని, పార్లర్ కు వచ్చే కస్టమర్లతో మంచి పేరు డెవలప్ చేసుకోవాలని అన్నారు.
మెస్ నిర్వాహకురాలి కోరిక మెరకు మెస్ లో భోజనం చేశారు. కూరలు రుచిగా ఉన్నాయని, భోజనం చాలా బాగుందని కలెక్టర్ కితాబిచ్చారు. వండే పదార్థాలలో శుచి, శుభ్రతను పాటిస్తూ నాణ్యతలో లోపం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.
ప్లాస్టిక్ ప్లేట్స్, కవర్స్ వాడకుండా నిషేదించాలని వాటికి ప్రత్యామ్నాయంగా అరటి అకులు ఉపయోగించాలని కలెక్టర్ సూచించారు. వంట అద్భుతంగా ఉందని ఇదే పద్దతి కొనసాగిస్తూ నమ్మకం పెంచుకుంటూ వ్యాపారం సాగించాలని ఆకాంక్షించారు.
వెంకటేశ్వర ఆటోమొబైల్ షాపు ఏర్పాటు కోసం రుణం ఎంత తీసుకున్నారు, వ్యాపారం ఎలా జరుగుతుంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. మార్కెట్ లో డిమాండ్ ఉన్న పరికరాలు మాత్రమే కొనుగోలు చేసి వ్యాపారం చేయాలని, పరికరాలు కొనుగోలు చేసే టైంలో నలుగురు దగ్గర ధరలను చెక్ చేసుకోవాలని అన్నారు. మన ఆదాయం ఎలా పెంచుకోవాలో ఆలోచిస్తూ వ్యాపారం చేయాలని, న్యాయబద్ధంగా ఉండాలని, మన పెట్టుబడి త్వరగా సంపాదించాలని అన్నారు.
ఈ తనిఖీల్లో జిల్లా కలెక్టర్ వెంట అదనపు డిఆర్డీవో నూరొద్దీన్, తహసీల్దార్ సంపత్ కుమార్, ఎంపిడివో సురేందర్, ఎంఐవో జయరాజ్, ఎంపిఓ రవీంద్ర ప్రసాద్, ఏపీఎం వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీ భవాని దుస్థితికి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం -ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, డిసెంబర్, 17:** ఖమ్మంలో బీసీ గురుకుల పాఠశాల విద్యార్థిని లక్ష్మీ భవాని ఎలుకల దాడికి గురై, సరైన వైద్యం అందక, కాలు, చేయి చచ్చుబడిపోవడానికి రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరే కారణమని రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఆరోపించారు. లక్ష్మీ భవాని ఘటనపై ఆయన తీవ్రంగా స్పందించారు. ఢిల్లీ నుంచి ఘటన గురించి తెలుసుకుని, విద్యార్థిని ఆరోగ్య పరిస్థితి పై వాకబు చేశారు. ఘటనపై ప్రభుత్వం తక్షణమే స్పందించి బాధిత విద్యార్థిని హైదరాబాద్ కు తరలించి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఏడాది కాలంగా సంక్షేమ హాస్టళ్లలో



సరైన సౌకర్యాలు, మంచి ఆహారం అందక విద్యార్థులు తరచూ అనారోగ్యాల బారిన పడటం.. ఆస్పత్రుల పాలవుతున్నా ప్రభుత్వంలో చలనం రావడం లేదని విమర్శించారు. హాస్టళ్లలో వసతుల గురించి ప్రతిపక్షంగా బీఆర్ఎస్ ప్రశ్నిస్తే.. ప్రభుత్వం ప్రతిష్టకు పోయి నిరుపేద విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతోందని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి.. సంక్షేమ హాస్టళ్లలో సరైన మౌళిక సదుపాయాలు కల్పించి, నాణ్యమైన ఆహారం అందించాలని ఎంపీ రవిచంద్ర కోరారు.

## లక్ష్మీ భవాని కీర్తిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర



**సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం (డిసెంబర్-17)** ఎలుకల దాడికి గురై ఖమ్మం మమత ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బీసీ గురుకుల విద్యార్థిని లక్ష్మీ భవాని కీర్తిని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పరామర్శించారు. విద్యార్థిని ఆరోగ్య పరిస్థితి పై ఆసుపత్రి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థిని తల్లి , ఇతర కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. ఎలుక కొరుకుడు , హాస్టల్లో సౌకర్యాల లేమి, విద్యార్థిని కి పదేపదే ఇంజెక్షన్లు వేయడం పై కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య.
విద్యార్థికి మెరుగైన వైద్యం అందించాలని కలెక్టర్ ను కోరారు ఈ సందర్భంగా సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ. సంక్షేమ హాస్టళ్లలో జరుగుతున్న దారుణాలను తప్పుపట్టారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాలతో తాము హాస్టల్ బాట పడితే... దిగివచ్చిన ప్రభుత్వం ఆర్భాటంగా కొత్త మెనూ లాంచ్ చేసినట్లు హడావిడి చేసిందని విమర్శించారు. మంత్రులు ముఖ్యమంత్రి విద్యార్థులతో కలిసి భోజనం చేసినట్లు చెబుతున్నారని... ఎవరికోసం భోజనం చేశారు...? ఆర్భాటం తప్ప మౌలిక వసతుల్లో ఏం మార్పు వచ్చిందని సండ్ర ప్రశ్నించారు. రఘునాధపాలెం (దానవాయిగుడెం) బీసీ గురుకులంలో ఒకే విద్యార్థిని 15 సార్లు ఎలుక కొరికిందని ,11 సార్లు పైగా ఒకే విద్యార్థిని ఎలుక కరుస్తుందంటే అధికారులు, టీచర్ల నిర్లక్ష్యం ఎంతుందో అర్థం చేసుకోవచ్చు అన్నారు. సరైన అవగాహన లేకుండా 15 సార్లు
వాక్సినేషన్ వేశారని విద్యార్థులు చెబుతుందని డాక్టర్ సలహా లేకుండా సరైన వైద్యం అందించకుండా వ్యాక్సినేషన్ ఎలా వేస్తారని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా ఆహారం బాగోలేక పాముకాట్లతో దాదాపు 40 మంది విద్యార్థులు చనిపోయారని ఆయన గుర్తు చేశారు. నిరుపేద విద్యార్థులు ఇన్ని ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం ఆర్భాటాలకు ఖర్చు చేస్తుంది తప్ప సంక్షేమ హాస్టల్లో మౌలిక వసతులు, బిల్డింగు, ఇతర మౌలిక సౌకర్యాలను కల్పించడంలో దృష్టి పెట్టడం లేదని సండ్ర వెంకట విమర్శించారు . ఖమ్మం జిల్లా కేంద్రంలో ఉన్న గురుకుల హాస్టల్ లోనే పరిస్థితి ఇలా ఉందంటే మిగతా చోట్ల ,రాష్ట్రవ్యాప్తంగా ఎలాంటి పరిస్థితి ఉందో అర్థం చేసుకోవచ్చని సండ్రా మండిపడ్డారు. ప్రభుత్వం తక్షణం స్పందించి విద్యార్థులు ఎలుకలు, పురుగులు, కుక్కలు ,కోతుల బారిన పడకుండా సంరక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. సండ్ర వెంకట వీరయ్య వెంట బీఆర్ఎస్ ఖమ్మం టౌన్ పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు, బీఆర్ఎస్ నేతలు బొమ్మెర రామ్మూర్తి, వుబ్బలపల్లి నిరోషా తదితరులు పాల్గొన్నారు..

## అదనపు కలెక్టర్ కి వినతి పత్రం అందజేసిన మేయర్ శాంతి కోటేష్ మరియు డిప్యూటీ మేయర్ శ్రీనివాస్

**సికే న్యూస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్**
ఈరోజు మేడ్చల్ మల్కాజ్గిరి అదనపు కలెక్టర్ రాధిక గుప్తా గారిని కలిసి జవహర్ నగర్ మున్సిపల్ పలు అభివృద్ధి పనులకు మరియు సమస్యలను తెలియజేయడం జరిగింది.జవహర్ మున్సిపల్ పరిధి లోని అంబేద్కర్ చౌరస్తా నుండి ఫైరింగ్ కట్ట వరకు 100 ఫీట్ల రోడ్డు విస్తీర్ణ గౌరవ మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం ఆమోదం తెలిపిన నేపథ్యంలో వారికి వినతిపత్రం అందజేశారు.జవహర్ నగర్ మున్సిపల్ పరిధిలోని అవుట్ సోర్సింగ్ పద్ధతిలో కార్మికులను నియమించడానికి. జిహెచ్ఎంసి పెండింగ్ పనులు గురించి వారితో చర్చించి



వారికి వినతిపత్రం అందజేయడం జరిగింది.

## అరెస్టు చేసిన గ్రామపం చాయతీ కార్మికులను వెంటనే విడుదల చేయాలి

**టియుసిఐ జిల్లాకార్య దర్శి షేక్ యాకుబ్ షావలి డిమాండ్**




**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి,డిసెంబర్ 17,**
రేవంత్ రెడ్డి ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులకు సక్రమంగా జీతాలు ఇవ్వకపోవడం వారి ఉద్యోగాలకు గ్యారెంటీ లేకపోవటం దీన్ని నిరసిస్తూ ఈనెల 17న జేఏసీ ఆధ్వర్యంలో చలో ఇందిరాపార్క్ పిలుపునిచ్చారు, ఒకవైపు పర్మిషన్ ఇచ్చి 16వ తారీకు రాత్రి నుంచి గ్రామపంచాయతీ నాయకులు ఇండ్లకు వెళ్లి బలవంతంగా పోలీస్ స్టేషన్లకు తీసుకెళ్లి బైండోవర్లు చేయడానికి వ్యతిరేకంగా, సోమవారం,టియుసిఐ ఇల్లందు ఏరియా కమిటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ సెంటర్లో ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు, ఈ సందర్భంగా టీయుసిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నాయిని రాజు మాట్లాడుతూ తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కొత్తపల్లి రవిని ఖమ్మం జిల్లా అధ్యక్షుడు అప్పారావును భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి వై గోపాల్ రావు కల్లూరు టీ పాలెం తదితర మండలాలకు చెందిన 40 మంది గ్రామపంచాయతీ కార్మికులను అక్రమంగా అరెస్టులు చేయడం సిగ్గుచేటు అన్నారు. ఇదేనా రేవంత్ రెడ్డి ప్రభుత్వ ప్రజా పరిపాలన అని వారి విమర్శించారు. గత ప్రభుత్వం ఏవిధానమైతే అవలంబించారో అదే విధానాలను కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబించడం కార్మిక హక్కుల మీద దాడులు చేయడం దుర్మార్గమైన చర్య అని వారి విమర్శించారు. ఇలాంటి విధానాలను వెంటనే విరమించుకొని కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని వారు కోరారు అదేవిధంగా అరెస్టు చేసిన వారందరినీ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రేవంత్ సర్కార్ గ్రామపంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోకపోగా కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని ఉద్యమిస్తుంటే అక్రమ అరెస్టులు చేయడం పచ్చి కార్మిక వ్యతిరేకమన్నారు. ప్రజాపాలన, ప్రజాస్వామ్యం అని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులపట్ల అత్యంత దుర్మార్గంగా వ్యవహరించడం సరైనది కాదన్నారు. తక్షణమే గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతన చట్టం అమలు చేయాలని మల్టీ పర్పస్ విధానం రద్దు చేయాలని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని లేనియెడల రానున్న రోజుల్లో గ్రామపంచాయతీ కార్మికులతో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తాం అని ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బుర్ర వెంకన్న, టియుసిఐ ఇల్లందు ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు. కోశాధికారి శేషయ్య, హమాలీ యూనియన్ అధ్యక్షులు గట్టు ఎలేందర్, అనబత్తుల నరేష్, ఈసాల వెంకన్న, చంద్రమౌళి బాలు పాండు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ఆదేశాలతో బెండలంపాడు, కనిగిరి గుట్టల సందర్శనలో బృందాలు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 17, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశానుసారం జిల్లాలో రైన్ వాటర్ టీం మరియు స్టూడియో పంచతంత్ర బృందాల మూడు రోజుల పర్యటనలో భాగంగా జిల్లా కలెక్టర్ గత పర్యటనలో బెండలం పాడు, కనిగిరి గుట్టల వ్యూ పాయింట్ మరియు కాకతీయుల సాంస్కృతి బాహ్య ప్రపంచానికి చాటి చెప్పి, పర్యాటక రంగం అభివృద్ధి పరిచే ఉద్దేశంతో కలెక్టర్ సూచన మేరకు చివరి రోజు మంగళవారం చంద్రు గొండ మండలం బెండలంపాడు, పాలకోయలొద్ది నుండి దట్టమైన అటవీ ప్రాంతంలో ట్రెక్కింగ్ చేసుకుంటూ కాలినడకన ద్వారా ప్రకృతి అందాలను వీక్షించుకుంటూ 1884 (564 మీటర్ల)అడుగుల ఎత్తుకు చేరుకొని అక్కడ బల్ల పరుపుగా ఉన్న విశాలమైన ప్రదేశంలో ఉన్నటువంటి వీరభద్ర స్వామి దేవాలయమును సందర్శించారు. కాకతీయుల సాంస్కృతి మరియు సాంప్రదాయాలు ఉట్టిపడే విధంగా 13వ శతాబ్దంలో గుట్ట చుట్టూ నిర్మించిన 15 అడుగుల ఎత్తులో ఉన్న రాతిగోడ ను సభ్యులు పరిశీలించారు. కాకతీయులు త్రాగునీటికి ఉపయోగించే ఏడాది పొడవునా నీరు ఉండే కోనేరులో మంచినీరు త్రాగి పరిశీలించారు. కాకతీయులు స్నానానికి ఉపయోగించేటువంటి పసుపు బావి, ఆ కాలంలో ఉపయోగించి నటువంటి రోలు, ఇసురు రాళ్లు, ఏనుగుల మోటబావి మరియు కాకతీయుల కాలంలో వాడినటువంటి వివిధ వస్తువులను పరిశీలించారు. అనంతరం గుట్టపైన ఉన్నటువంటి ఆహ్లాదకరమైన ఆ వాతావరణం వ్యూ పాయింట్ మరియు ప్రకృతి అందాలను కెమెరాలలో చిత్రీకరించారు. బెండలంపాడు గ్రామంలో సాగు చేస్తున్నటువంటి వెదురు ప్లాంటేషన్ మరియు అడవిని బృందాలు పరిశీలించాయి. అనంతరం బెండలంపురం అటవీ ప్రాంతంలో కొలువై ఉన్న పురాతన హస్తాల వీరస్వామి ఆలయం ను సందర్శించి ఆలయ చరిత్ర మరియు అక్కడి గిరిజనుల సాంస్కృతి సాంప్రదాయాల గురించి అధికారులను తెలుసుకున్నారు. అనంతరం ములకలపల్లి మండలం నాయకుల పోడు గ్రామంలో మాస్క్ తయారీ కేంద్రంను బృంద సభ్యులు పరిశీలించి మాస్క్ తయారీ ప్రక్రియను చిత్రీకరించారు.

అనంతరం రైన్ వాటర్ ప్రాజెక్ట్ ఫౌండర్ సీఈవో కల్పన రమేష్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాలతో జిల్లాలో మూడు రోజుల నేటితో ముగిసిందన్నారు. కాకతీయుల కాలంలో నిర్మించినటువంటి కట్టడాలు, కాకతీయులు వాడిన వస్తువులను బెండలంపాడు ప్రకృతి అందాలు ఎంతో ఆనందాన్నిచ్చాయన్నారు.

# క్రీడాకారుల్లో ప్రతిభను వెలికితీసేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తున్నది.

- రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డి సి ఎం ఎస్ చైర్మన్ కొత్వాల.
- కొత్తగూడెంలో క్రీడలను ప్రారంభించిన కొత్వాల.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 17,క్రీడాకారుల్లో వున్న ప్రతిభను వెలికితీసేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తున్నదని రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డి సి ఎం ఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సీ ఎమ్ కప్ క్రీడల నిర్వహణలో భాగంగా కొత్తగూడెం రామచంద్ర కళాశాల ఆవరణలో మంగళవారం జరిగిన వాలీబాల్, మహిళల వాలీబాల్, చెస్ వంటి క్రీడలను కొత్వాల ప్రారంభించారు.

ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా క్రీడాకారుల్లో వున్న ప్రతిభను వెలికితీసేలా క్రీడలు నిర్వహించడం శుభపరిణామం అని అన్నారు. నేటి యువత క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని, అంతర్జాతీయంగా ఎదిగి తమ సత్తా చాటాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రత్యేక క్రీడా యూనివర్సిటీ ఏర్పాటు చేయనున్నారని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా స్పోర్ట్స్ అధికారి ఎన్ పరం

# ప్రజలు రెవిన్యూ సదస్సులను ఉపయోగించుకొని భూ సమస్య సమస్యలను పరిష్కరించుకోవాలి.

గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి.




సీ కే న్యూస్ ఎటపాక ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 17, ఎటపాక మండలం పురుషోత్తపట్నం, మరియు గుండాల గ్రామపంచాయతీలలో రెవిన్యూ సదస్సులో భాగంగా రెండు పంచాయతీలలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో స్థానిక సర్పంచ్ లతో పాటు, గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల ఆరవ తేదీ నుంచి డిసెంబర్ 8వ తేదీ వరకు 33 రోజులపాటు రెవిన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుంది కావున ప్రజల భూములకు సంబంధించి, భూ కొలతల్లో తేడాలు, సర్వే నెంబర్లలో మార్పులు, వారసత్వం పేర్ల నమోదు, సరిహద్దు భూ సమస్య, భూవిస్తీర్ణంలో తేడాలు, రీ సర్వే రికార్డుల నమోదు అయిన తప్పులు, కబ్జాలతో కోల్పోయిన భూములు, అసైన్డ్, చుక్కల భూముల పరాధీనం, వంటి వాటిపై వినతలు తీసుకొని పరిష్కారం చూపుతారు అని గుండాల ఎంపిటిసి గారు తెలిపారు ఈ కార్యక్రమంలో, గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, సర్పంచ్ బుద్ధ ఆదినారాయణ, సర్పంచ్, గుండి సీతాలక్ష్మి, ఉపసర్పంచులు, సార్ రెడ్డి శ్రీనివాసరెడ్డి, తోట శశి కుమార్, తహసిల్దార్ కారం సుబ్బారావు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ మరియు రెవెన్యూ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు మెడికల్ సిబ్బంది మరియు గ్రామ పంచాయతీల ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ముగిసిన బాస్కెట్ బాల్ జిల్లా జట్ల ఎంపికలు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),డిసెంబర్ 17,రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎం కప్ 2024 పోటీలలో భాగంగా జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ ఆదేశాలతో జిల్లా యువజన క్రీడల అధికారి పరదామ రెడ్డి అధ్యక్షతన సీనియర్ బాస్కెట్ బాల్ క్రీడాకారులు జాన్సన్ డేవిడ్ (బాబు) మనీ నాయుడు ఆధ్వర్యంలో కొత్తగూడెం ప్రగతి మైదానంలో జిల్లా బాస్కెట్ బాల్ పోటీలు నిర్వహించి, సీఎం కప్ 2024 రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ పోటీలో పాల్గొనే జిల్లా బాస్కెట్ బాల్ పురుషుల, స్త్రీల జట్లను ఎంపికలు చేసినట్లు తెలిపారు. ఈ జిల్లా పోటీలకు గాను జిల్లా నలుమూలల నుండి సుమారు 120 బాస్కెట్ బాల్ క్రీడాకారులు పాల్గొన్నారు. వీరిలో నుండి అత్యద్భుత మైన ఆటను ప్రదర్శించిన క్రీడాకారులను ఎంపిక చేసి ఈనెల 27 నుండి 30 వరకు హైదరాబాదులో నిర్వహించు రాష్ట్రస్థాయి సీఎం కప్ 2024 పోటీలకు పంపించనున్నట్లు జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి పరందామ రెడ్డి తెలిపారు. ఈ పోటీలో భాగంగా డివైఎస్ఓ ఆఫీస్ స్టాఫ్ తిరుమల రావు, లక్ష్మణ్, సీనియర్ బాస్కెట్ బాల్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# ప్రతిభను వెలికి తీసేందుకే సీఎం కప్ పోటీలు.



టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 17,గ్రామీణ ప్రాంతాల క్రీడాకారులను వెలికితీయడానికి రాష్ట్రవ్యాప్తంగా సీఎం కప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మంగళవారం కొత్తగూడెం డిగ్రీ కళాశాలలో ఆవరణలో జరిగిన క్రీడలను టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు జిల్లా క్రీడల అధికారి పరంధామ రెడ్డితో, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె వనజ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి క్రీడా రంగాన్ని ప్రోత్సహించడానికి ఆ శాఖకు రూ.364 కోట్ల నిధులు కేటాయించారని, జిల్లాలో క్రీడాకారులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించి రాష్ట్ర, జాతీయ స్థాయిలో సత్తా చాటెందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారాన్నారు.

# ఒక్క సారి వాడి వదిలేసే ప్లాస్టిక్ వద్దేవద్దు

- జనవరి ఒకటి నుంచి సింగిల్ యూజర్ ప్లాస్టిక్ పై పూర్తి ఆంక్షలు
- దాట్ల వివేక్ వర్మ, ప్రాజెక్ట్ ఆఫీసర్, ఎస్ ఆర్ యు-జివిఎంసి




సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 17 : ఒక్క సారి వాడి వదిలేసె ప్లాస్టిక్ వద్దేవద్దు అని ఎస్ ఆర్ యు-జివిఎంసి ప్రాజెక్ట్ ఆఫీసర్ దాట్ల వివేక్ వర్మ అని కోరారు. జివిఎంసి కమిషనర్ సంపత్ కుమార్ ఆదేశాలు అనుసరించి మంగళవారం ఉదయం శివాజీ పాలెం జివిఎంసి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే నష్టాలు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి ఒకటి నుంచి ఒక్క సారి వాడి వదిలేసె 16 రకాల ప్లాస్టిక్ పై పూర్తి ఆంక్షలు అమలు చేయడం జరుగుతుంది అన్నారు. దీనిని దృష్టి లోనికి తీసుకొని విద్యార్థులు అందరూ ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టాలు తమ కుటుంబీకులకు వివరించి వాటి వినియోగాన్ని నివారించాలని కోరారు.

గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా వాడి వదిలేసే ప్లాస్టిక్ వల్ల జీవవైవిధ్యానికి, భవిష్యత్తు తరాలకు కలిగే నష్టాలు వివరించారు.

ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ యు ప్రోగ్రామ్ ఆఫీసర్స్ ప్రమీల, దివ్య, మంగరాజు, అధ్యాపకురాలు మురహర రావు గాంధీ తదితరులు మాట్లాడారు. గ్రీన్ వాలంటీర్ రవితేజ పాల్గొన్నారు. విద్యార్థులు మనం జీవించటానికి మరో భూమి లేదని, ఒక్క సారి వాడి వదిలేసె ప్లాస్టిక్ వద్దేవద్దు అని నినాదాలు పలికారు.

# తెలంగాణ చెస్ అసోసియేషన్ గోల్డెన్ జూబ్లీ సందర్భంగా చెస్ పోటీలు

- షాద్ నగర్ చెస్ అకాడమీకి ప్రైజ్లే, ప్రైజులు
- చెస్ పోటీలలో పాల్గొన్న షాద్నగర్ చెస్ అకాడమీ క్రీడాకారులు
- గెలుపొందిన విద్యార్థులను అభినందించిన చెస్ అకాడమీ కోచ్ వానరసి జగన్






సి కే న్యూస్ షాద్ నగర్ :డిసెంబర్ 17: హైదరాబాద్ లో ఎల్ బీ స్టేడియంలో జరిగిన తెలంగాణ స్టేట్ చెస్ అసోసియేషన్ 50 సంవత్సరాల గోల్డెన్ జూబ్లీ సందర్భంగా నిర్వహించిన ర్యాంకింగ్ చెస్ టోర్నమెంట్ లో షాద్ నగర్ పట్టణానికి చెందిన షాద్ నగర్ చెస్ అకాడమీ కోచ్ వానరసి జగన్ అధ్వర్యంలో పట్టణానికి చెందిన చదరంగం క్రీడాకారులు పాల్గొన్నారు. అండర్ 07, 09, 11, 13 విభాగలో ఈశాని, సుమీత్ కుమార్, దియాంషి రెడ్డి, చార్విక్ శౌర్యా, కార్తికేయ, శ్రీహర్షిత్, సాత్విక్, నిఖిల్ వీర వెంకటేష్, ఆదిదేవ రెడ్డి, భవీన్ రాథోడ్, ప్రణీత్ తేజ, ఉష శ్విని, దివ్య శ్రీ, సాయి సుశాంత్, సాత్విక్ గౌడ్, రిత్విక్ గౌతమ్, శ్రీలిఖిత్, ధనిష్ సాయి తేజ్, శ్రీ రోహన్, వేదన, వేధిత, సుగంధన్ చందరగా క్రీడాకారులు అందరూ అద్భుతమైన ప్రదర్శన కనబర్చి మెరిట్ సర్టిఫికెట్ లు,గోల్డ్ మెడల్స్, ట్రోఫీస్ సాధించారు. ఈ సందర్భంగా కోచ్ జగన్ మాట్లాడుతూ మెదడుకు పదును చేయాలంటే చెస్ ఆడాలని దీనితో జ్ఞాపకశక్తి పెరుగుతుందని పిల్లలు చురుకుగా తయారు అవుతారని తెలిపారు. ఈ సందర్భంగా గెలుపొందిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

# సమగ్ర శిక్షా ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

సమగ్ర శిక్షా ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ వర్తింపజేయాలి



సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి,డిసెంబర్ 17,
సమగ్ర శిక్షా ఉద్యోగులు గత 8 రోజులుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ వద్ద గల ధర్నా చౌక్ లో చేస్తున్న సమ్మెకు తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్ మద్దతు,సంఘీభావాన్ని తెలిపారు. ఈ సందర్భంగా సమ్మె శిబిరాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ, సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు 8 రోజులుగా సమ్మె చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం వారి సమస్యలను పరిష్కరించుటలో భాగంగా చర్చలకు పిలవకుండా తాత్సారం చేయడం సరైనది కాదని,రాష్ట్ర ముఖ్యమంత్రి గారు వారిని చర్చలకు పిలిచి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని,కేజీబీవీలో చదువుతున్న పేద విద్యార్థినీలకు విద్యాపరంగా నష్టం జరగకుండా కేజీబీవీ సిబ్బంది సమస్యలను పరిష్కరించి సిబ్బంది విధులకు హాజరై నాణ్యమైన విద్య అందించేటట్లు చూడాలని,సమగ్ర శిక్షా అభియాన్ లో చాలా సంవత్సరాలుగా పనిచేస్తున్న ఉద్యోగుల యొక్క సర్వీసును రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు వెంటనే క్రమబద్ధీకరించి మాట నిలుపుకోవాలని,ఈలోగా వారికి మినిమం టైం స్కేల్ వర్తింపచేయాలని,వారి యొక్క ప్రధాన డిమాండ్లన్నింటినీ పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్షా ఉద్యోగులు వారి యొక్క పూర్తి సమయాన్ని ఉద్యోగ విధులకే కేటాయిస్తూ,రాష్ట్ర ప్రభుత్వానికి సహకరిస్తూ,రాష్ట్ర విద్యాశాఖ పథకాలు సజావుగా అమలు కావడంలో సహకరిస్తున్న,కేజీబీవీ లో పనిచేస్తున్న ఉపాధ్యాయునిలు ఆ పాఠశాలల్లోని విద్యార్థినీలకు నాణ్యమైన విద్యనందిస్తూ 24 గంటలు పనిచేస్తున్నారని,రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తూ నాణ్యమైన విద్యను అందించడంలో,పాఠశాల విద్యా బలోపేతంలో తమ వంతు పాత్రను పోషిస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులను వెంటనే రెగ్యులరైజ్ చేసి, సమాన పనికి సమాన వేతనం,మినిమం టైం స్కేల్ ఇవ్వాలని,వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని,అన్ని రకాల సెలవులు వర్తింపజేయాలని,హెల్త్ కార్డులు జారీ చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమ్మెకు శిబిరంలో టిపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి బి.రమేష్, ఎస్.ఎస్.ఏ కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు మోహన్ భూక్య,ప్రధాన కార్యదర్శి చందు భట్టు,వర్కింగ్ ప్రెసిడెంట్ పి. సిద్దు,ముఖ్య సలహాదారు వనమా సురేష్,ఉద్యోగులు,సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ హాస్పిటల్ లను బలోపేతం చేయాలి.

- ప్రవేట్ ఆసుపత్రులలో జరుగుతున్న దోపిడీని అరికట్టాలి.
- పి వై ఎల్ రాష్ట్ర కార్యదర్శి వాంకుడోత్ అజయ్.
- పి ఓ డబ్ల్యు తెలంగాణ మాజీ రాష్ట్ర కార్యదర్శి చంద్ర అరుణ.



సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి,డిసెంబర్ 17,పి ఓ డబ్ల్యు, పి వై ఎల్ సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం టేకులపల్లి మండలం సులానగర్ లో ప్రభుత్వ ఆసుపత్రుని బలోపేతం చేయాలని,

ప్రైవేటు కార్పోరేట్ ఆసుపత్రుల దోపిడిని అరికట్టాలని తదితర డిమాండ్లతో కూడిన పోస్టర్లను ఆవిష్కరణ చేశారు. తదనంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా పి వై ఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాంకుడోత్ అజయ్, తెలంగాణ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి చంద్ర అరుణ, పి ఓ డబ్ల్యు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు యదలపల్లి సావిత్రి లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేయాలని, ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, ప్రభుత్వ ఆసుపత్రి లలో సరిపోను మందులు సరఫరా చేయాలని, ప్రైవేట్ కార్పొరేట్ హాస్పటల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని అనవసరమైన ఆపరేషన్లు, అనవసరమైన టెస్టులను ప్రభుత్వం నియంత్రించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపట్టామని వారన్నారు. ప్రజా ఆరోగ్యం పేరుతో అధికారంలోకి వచ్చిన పాలకులు పెద ,మధ్యతరగతి ప్రజలు వైద్యం అందక ఇబ్బంది పడుతుంటే ప్రభుత్వ ఆసుపత్రులను అభివృద్ధి చేయడంలో ఘోరంగా విఫలం అవుతున్నారని వారు విమర్శించారు ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం జిల్లా అధ్యక్షులు దారావత్ దేవా, జిల్లా సహాయ కార్యదర్శి పూనేం మంగయ్య,ప్రగతిశీల మహిళా సంఘం పి ఓ డబ్ల్యు జిల్లా నాయకురాలు కోరం ముత్తక్క తదితరులు పాల్గొన్నారు.

# నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన సికింద్రాబాద్ రీజినల్ మేనేజర్ రాజశేఖర్




సీకే న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్ : మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుషాయిగూడ బస్ డిపో వద్ద ప్రపంచం మేధావి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రతి మంగళవారం పూలమాల కార్యక్రమం 364 వ వారం ఘనంగా నిర్వహించుకుని 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం సికింద్రాబాద్ రీజినల్ మేనేజర్ రాజశేఖర్ డిప్యూటీ రీజినల్ మేనేజర్ భీమ్ రెడ్డి చౌహాన్ గార్ల చేతుల మీదుగా డిపో ఎదురుగా ఉన్న బంజారా ఫంక్షన్ హాల్ యందు ఆవిష్కరించుకోవడం జరిగింది ఈకార్యక్రమంలో,కుషాయిగూడ బస్ డిపో మేనేజర్ మహేష్ కుమార్, అసిస్టెంట్ మేనేజర్ ఆనంద్ రావు, మెకానికల్ ఫోర్ మెన్ వ్యాస్, టి జి ఎస్ ఆర్ టి సి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ స్టేట్ జనరల్ సెక్రెటరీ పద్మారావు, చైర్మన్ సుభాష్, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ వల్లూరి బాబు, డిపో సెక్రటరీ ఆట పందరి, డిపో ప్రెసిడెంట్ చక్ర మోహన్, స్టేట్ సెక్రెటరీ కౌసల్య, స్టేట్ సెక్రటరీ గౌడ, రవికి డిపో వైస్ ప్రెసిడెంట్ సిహెచ్ నర్సింగరావు, మాజీ వెల్ఫేర్ సభ్యులు నర్సింగరావు, ప్రస్తుత వెల్ఫేర్ సభ్యులు రాములు, బీసీ వెల్ఫేర్ అధ్యక్షులు ఉపేందర్, కుషాయిగూడ ఎస్సీ ఎస్టీ కార్మిక సోదర సోదరీమణులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది